రైల్వే ట్రాక్ మీదికి రావొద్దు



నవతెలంగాణ -గజ్వేల్

రైల్వే ట్రాక్ మీదకి ప్రజలు రావద్దని, అదేవిధంగా పశువులు, మేకలను రాకుండా చూసుకోవాలని గ్రామస్తులకు దక్షిణ మధ్య శాఖ రైల్వే శాఖ అధికారులు సూచించారు. బుధవారం సాయంత్రం మనోహరాబాద్ కొత్తపల్లి రైల్వే మార్గంలో సాయంత్రం రైల్ ట్రాయల్స్ అధికారులు నిర్వహించారు. గురువారం రైలు రాకపోక సాగిస్తామని దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు తెలిపారు. అతివేగంతో రైలు పరుగులు తీస్తున్నది ఎవరు రైల్ ట్రాక్ మీదకి రావద్దని వారు సూచించారు. 8 భోగిలతో రైల్ ట్రాయలను నిర్వహించారు.

నవతెలంగాణ 1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 30 మార్చి 2023

వ్యవసాయానికి సింగూరు నీరు విడుదల



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ మండల పరిధిలోని సింగూరు ప్రాజెక్టు నుంచి దిగువనున్న గణపురం ఆయకట్టు రైతులకు వరిసాగు కోసం బుధవారం రాత్రి 8 గంటలకు ప్రాజెక్టు దివాభాగంలో ఉన్న జల విద్యుత్ ఉపకేంద్రం ద్వారా 30 వేల క్యూసెక్కుల నీటిని వదల నున్నట్లు చౌటకూర్ తాసిల్దార్ కిష్టయ్య తెలిపారు. యాసంగి పంటలకు తప్పకుండా నీరందిస్తామని.. రైతులకు ఇబ్బందుల్లేకుండా చూస్తామన్నారు. రైతులు ఎలాంటి అపోహాలకు గురికావద్దన్నారు. వరి పంట పొట్ట దశలో ఉన్నందున ఎక్కువగా నీరు తాగే అవకాశం ఉందని.. అందుకే నీటిని విడుదల చేస్తున్నామన్నారు. అంతేకాకుండా సింగూరు ఎడమ కాలువ ద్వారా సుమారు 40000 ఎకరాలకు నీరు అందిస్తున్నామన్నారు. కాగా పశువుల కాపరులు, మత్స్యకారులు నీటి విడుదల గమనించి అటువైపు వెళ్లవద్దన్నారు.

నేటి జిల్లా మహాసభను జయప్రదం చేయండి



నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

ఈ నెల 30న హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి జిల్లా మహాసభను విజయవంతం చేయాలని డి.హెచ్.పి.యస్ జిల్లా కార్యదర్శి వేల్పుల బాలమల్లు కోరారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాలు గడుస్తున్నా అంటరాని తనం కుల వివక్ష ,దళితుల ఆర్థిక స్థితిగతులు ఏమాత్రం మారలేదన్నారు. జిల్లా మహాసభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి తాళ్ళపల్లి లక్ష్మణ్, సిద్దిపేట జిల్లా సిపిఐ కార్యదర్శి మంద పవన్,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నిర్మాణ బాద్యులు గడిపె మల్లేశ్ హాజరవుతారన్ననారు.మహాసభకు జిల్లా నలుమూలల నుండి దళితులు,నాయకులు, కార్యకర్తలు అనగారిన ప్రజలు తరలి వచ్చి మహాసభను జయప్రదం చేయాలని కోరారు.

పల్లెకుంట చెరువులోకి నీళ్లు వదలాలి



నవతెలంగాణ సిద్ధిపేట రూరల్

మండల పరిధిలోని పెద్దలింగారెడ్డిపల్లి గ్రామంలో పల్లె కుంట చెరువులోకి నీళ్ల వదలాలని ఎస్సీ సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ పెద్దలింగారెడ్డిపల్లి గ్రామం కెనాల్ నుంచి నీళ్ల నారాయణరావు పేట, గోపులాపూర్, లక్ష్మీదేవిపల్లి, చెరువులు నిండి పంటలు పండుతున్నా యని, పల్లె కుంట చెరువులోకి మాత్రం నీళ్ళు రావడం లేదని అన్నారు. చెరువు చుట్టుపక్కల ఉన్న కొద్ది మంది రైతులు తమ పొలాలు మునిగిపోతాయని నీళ్ల వదు లుతాలేరన్నారు. చెరువు నిండితే క్రింద ఉన్నటువంటి పొలాలు కాకుండా దాని చుట్టూ ఉన్న పంట పొలాలకు నీరు అందుతుందని అన్నారు. దీనిపై మంత్రి హరీష్ రావు స్పందించి వెంటనే చెరువులోకి నీళ్ల వదలాలని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



నవతెలంగాణ రామచంద్రాపురం

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... కోహీర్ మండలం మనియార్ పల్లిచెందిన భరత్(26) తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఫొటోగ్రాఫర్‌గా జీవనం సాగిస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం సమయంలో మోటార్ సైకిల్ పై వెళుతున్న భరత్ అదుపుతప్పి కింద పడిపోయాడు. తలకు గాయమైన ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. అందరితో కలిసిమెలిసి ఉండే భరత్ మృతి చెందడంతో కాలనీవాసులు కన్నీరు మున్నేరయ్యారు.

లారీ బైక్ ఢీ.. యువకుడు మృతి



నవ తెలంగాణ కౌడిపల్లి

లారీ బైక్ ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన కౌడిపల్లి మండలం తునికి సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద బుధవారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబీకుల కథనం ప్రకారం... కౌడిపల్లి మండలం ముట్రాజ్ పల్లి కి చెందిన సుంచు అశోక్ (28) బైక్ రిజిస్ట్రేషన్ కోసం నర్సాపూర్ వెళ్లాడు తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. దీంతో అశోక్ తలకు తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని తరలించారు.

బస్సును ఢీకొట్టిన విద్యార్థులు



నవతెలంగాణ సిద్దిపేట - దుబ్బాక రూరల్

ఇంటర్ ఫస్టియర్ పరీక్ష రాసి వస్తుండగా ముగ్గురు విద్యార్థులు రోడ్డు ప్రమాదానికి గురైన ఘటన సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సీతారాంజనేయ థియేటర్ దగ్గర బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... అక్బరుపేట భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన బొల్లారం దినేష్(17), సిద్దినిబలరాజు(17), రంజిత్(17) ఒకే బైక్‌పై సిద్దిపేట్ లో పరీక్షలు రాసేందుకు చిట్టాపూర్ నుండి వెళ్లారు. పరీక్ష రాసి వస్తుండగా సిద్దిపేట పట్టణంలో జనగాం డిపోకి చెందిన బస్సును వెనుక నుండి ఢీకొట్టారు. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా మరొకరు క్షేమంగా ఉన్నట్లు సమాచారం. తీవ్ర గాయాలైన దినేష్‌ను హైదరాబాద్ తరలించారు. సిద్ధిని బాలరాజు సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిసింది. సిద్దిపేట జిల్లాలో అక్బరుపేట భూంపల్లి మండలానికి చెందిన చిట్టాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి బుధవారం సిద్దిపేట ప్రాంతీయ ఆస్పత్రిలో కలిసి పరామర్శించారు. అనంతరం విద్యార్థులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని జిల్లా వైద్యాధికారి కాశీనాథ్ ని కోరారు. అనంతరం హైదరాబాద్ లో చికిత్స పొందుతున్న దినేష్ కుటుంబీలతో ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.





సంగారెడ్డిపై పెద్దల నజర్



సంగారెడ్డి జిల్లా రాజకీయాలు రోజుకోమలుపు తిరుగుతున్నాయి. అందులో జిల్లా కేంద్రమైన సంగారెడ్డి నియోజకవర్గంపై బీఆర్ఎస్‌లోని పెద్దల నజర్ పడింది. ఆ పార్టీ అధిష్టానం మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డిని ఇన్‌చార్జీగా పంపింది. సంగారెడ్డితో పాటు జహీరాబాద్ నియోకవర్గానికి కూడా ఆయనే ఇంచార్జీగా ఉన్నారు. మరో పక్క రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు కూడా ఇక్కడి నుంచి తనో లేక తన సతీమణినో బరిలో దిగే అవకాశముంది. స్థానిక నాయకులైన చింత ప్రభాకర్‌తో పాటు డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం కూడా పోటీ చేస్తామంటున్నారు. వీరే కాకుండా మరో ఇద్దరుముగ్గురు బడా వ్యక్తులు టికెట్ కోసం పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు.

- బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీగా ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి
- ఎన్నికల బరిలో ఆయనే ఉంటారనే చర్చ
- మంత్రి హరీశ్‌రావు సతీమణీ పోటీకి సై
- సిద్దిపేటలో శ్రీనిత బరిలో దిగితే సంగారెడ్డికి హరీశ్‌రావు
- మరో ఇద్దరు పెద్దల పేర్లు తెరపైకి వచ్చినట్లు ప్రచారం
- చింత ప్రభాకర్ అనారోగ్యంతో దూకుడు పెంచిన ఆశావహులు
- పోటీకి సన్నద్ధమవుతున్న పట్నం మాణిక్యం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి


రాబోయే ఎన్నికలు నువ్వా నేనా అన్నట్లుగా సాగే అవకాశముంది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీతో పాటు ఇతర పార్టీల మధ్య పోటీ తీవ్రంగా ఉండనుంది. అధికారంలో ఉన్న బీఆర్ఎస్ మూడోసారి గెలిచి తీరాలనే పట్టుదలతో ఉంది. అందుకే ప్రతి నియోజకవర్గంలో గెలిచి తీరాలని చూస్తుంది. సంగారెడ్డి నియోజవకర్గంలో కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహిస్తుంది. తూర్పు జగ్గారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన మళ్లీ కాంగ్రెస్ నుంచి బరిలోకి దిగుతానని చెబుతున్నారు. ఆయన్ను ఢీ కొని గెలవాలంటే ఆర్థిక మూలాలున్న వ్యక్తులు, ప్రజాబాహుల్యంలో పట్టున్న వ్యక్తులకైనా టికెట్ ఇవ్వాలని పార్టీ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తుంది.

సంగారెడ్డి ఇంచార్జీగా ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి



సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జీగా ఎమ్మెల్సీ వెంకట్రా మిరెడ్డిని పార్టీ నియమించింది. పార్టీ చేపట్టిన ఆత్మీయ సమ్మేళనాలు, ప్రగతి నివేదన సభలు ఇతర పార్టీ కార్యక్రమాలన్నీ ఎపెక్ట్‌గా జరిపేందుకు వెంకట్రామిరెడ్డిని నియమించినట్లు చెబుతున్నారు. సంగారెడ్డిలో చింత ప్రభాకర్ అంతాతానై నడిపారు. ప్రోటోకాల్ సమస్య ఉందని ఆయనకు రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఆయనే పోటీ చేస్తారని బావించారు. అయితే ఆయన ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. యాక్టీవ్ పాలిటిక్స్‌ను నడపడం ఇబ్బంది అనే బావన పార్టీకి వచ్చింది. అందుకే అధిష్టానం సంగారెడ్డిలో ప్రత్యామ్నాయ నాయకత్వా న్ని ముందుకు తెచ్చింది. సిద్దిపేట జిల్లా కలెక్టర్‌గా ఉన్న వెం కట్రామిరెడ్డి ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ అయ్యారు. ఆయ నకు ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నాయనే చర్చ ఉంది. అందుకే ఆయన్ను సంగారెడ్డి ఇంచార్జీగా పంపారంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయనకే టికెట్ ఇస్తారనే ప్రచారం కూడా ఉంది. పార్టీ కార్యక్రమాలను నడిపేందుకు సంగారెడ్డి, జహీరా బాద్ నియోజకవర్గాలకు వెంకట్రామిరెడ్డిని నియమించారు. ఆయనే అన్ని చక్కదిద్దుతారని పార్టీకి ఇక నుంచి ఆయనే అన్ని తానై నడుపుతారనే సంకేతాలు కూడా ఇచ్చినట్లు తెలుస్తుంది. పార్టీ పరంగా పెట్టే ఫ్లెక్సీలు, కౌటౌట్లు, బ్యానర్లలో విధిగా వెంకట్రామిరెడ్డి ఫోటోను కూడా వేయాలని పార్టీ అధిష్టానం నియోజకవర్గ నాయకులకు సూచించినట్లు చెబుతున్నారు. అంటే వచ్చే ఎన్నికల్లో ఆయనకు టికెట్ ఇవ్వడం వల్ల సంగారెడ్డితో పాటు జహీరాబాద్ ఎన్నికల వ్యయం కూడా ఆయనే భరించే అవకాశముందనే చర్చ జరుగుతుంది.

తన్నీరు కుటుంబంలో ఒకరు



సంగారెడ్డి బీఆర్ఎస్ ఇంచార్జీగా ఉన్న చింత ప్రభాకర్ అనారోగ్యం వల్ల పోటీకి దూరంగా ఉంటే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా తన్నీరు కుటుంబంలో ఒకరు దిగే అవకాశముందంటున్నారు. ఆర్థిక మంత్రి హరీశ్‌రావు సతీమణీ శ్రీనిత కూడా వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారంటున్నారు. ఆమె పోటీ చేస్తే సిద్దిపేట బరిలో ఉండారంటున్నారు. ఎందుకంటే సిద్దిపేట నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ఆరు పర్యాయాలు గెలిచారు. హరీశ్‌రావు కూడా మూడు సార్లు ఉప ఎన్నికల్లో మూడు సార్లు జనరల్ ఎన్నికల్లో గెలిచారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన హరీశ్‌రావు రాష్ట్ర మంత్రిగా ఉన్నారు. సిద్దిపేటను ఎంతో అభివృద్ధి చేశారు. అక్కడ కాంగ్రెస్, బీజేపీ నుంచి బలమైన అభ్యర్థులెవ్వరూ లేరు. అందుకే లక్షకు పైగా ఓట్ల మెజార్టీతో హరీశ్‌రావు సిద్దిపేటలో గెలుస్తు వస్తున్నారు. సునాయంగా గెలిచే సీటు కావడంతో అక్కడ తన సతీమణీని పోటీ చేయించే అవకాశముందంటున్నారు. ఆమె అక్కడ పోటీ చేస్తే హరీశ్‌రావు సంగారెడ్డి నుంచి పోటీ చేసే అవకాశముందంటున్నారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి ఆర్థిక, అంగ బలముంది. ఆయన్ను ఢీకొని ఓడించాలంటే అంతకు మించిన ఆర్థిక బలమున్న వ్యక్తులే పోటీ చేయాలి. లేదంటే ప్రజల్లో పట్టున్న వ్యక్తులై ఉండాలి. హరీశ్‌రావు లేదంటే ఆయన సతీమణీ ఎవరు పోటీ చేసినా ఆర్థిక, అంగ బల ప్రదర్శన చేయగల్గుతారు.

చింత అనార్యోగం.. దూకుడు పెంచిన మాణిక్యం



మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఇటీవల ఆనార్యోగం పాలయ్యా రు. ఆయన కోలుకున్నప్పటికీ ఎన్నికల పోరాటంలో యాక్టీవ్‌గా పనిచేసే అవకాశాల్లేవు. దీనిని ఆసరా చేసుకుని కొందరు నాయకులు తమకే టికెట్ వస్తుందనే అంచనాలో ఉన్నారు. డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం టికెట్ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. తన సంస్థ ద్వారా నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చే స్తున్నారు. యువతను ఆకట్టుకునేందకు క్రీడలు పెట్టి లక్షలు ఖర్చు చేస్తున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న తనకు టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. ఊరూరా పర్యటిస్తు స్వంత డబ్బులతో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. జగ్గారెడ్డిని ఓడించే శక్తి తనకుందని చెబుతున్నారు. బీఆర్ఎస్ టికెట్ తనకు ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. బీఆర్ఎస్ టికెట్ ఇచ్చినా ఇవ్వకపోయినా పోటీ చేయడం ఖాయమని ఆయన అనుచరులు చెబుతున్నారు.

పదో తరగతి పరీక్షలకు గట్టి బందోబస్తు

నవతెలంగాణ మెదక్ రూరల్

పదో తరగతి పరీక్షలకు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, ఏప్రిల్ 3 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్న పదో తరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యా శాఖామంత్రి సబితా ఇంద్రారెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం జిల్లాల కలెక్టర్లతో నిర్వహించి వీడియో కాన్ఫరెన్సులో మంత్రి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలో గతంలో ఉన్న 11 పేపర్లను ప్రస్తుతం 6 పేపర్లుగా కుదించామన్నారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్లను వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అవసరమైన ప్రోత్సాహకం, మోటివేషన్ అందించాలని తెలిపారు. విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్స్, సైన్స్ మినహాయించి ప్రతి పరీక్ష ఉదయం 9.30 నుంచి 12.30 జరుగుతాయని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్స్, సైన్స్ పరీక్షలు 9.30 నుంచి 12.50 వరకు జరుగుతుందని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ లకు సూచించారు. జిల్లా కలెక్టర్ రాజర్సిషా మాట్లాడుతూ ఏప్రిల్ 3 నుండి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలపై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశామన్నారు. పరీక్షల పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో 5,347 మంది బాలురు, 5,353 మంది బాలికలు మొత్తం 10,700 మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి 69 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అన్ని కేంద్రాలకు పరిశీలించి ఫర్నీచర్, విద్యుత్, మంచినీటి సౌకర్యం వంటి అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ప్రహరీలు లేని పాఠశాలలను గుర్తించి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. సీసీకెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. 16 ప్రశ్న పత్రాల స్టోరేజి పాయింట్లు గుర్తించామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, జిరాక్స్ కేంద్రాల మూసివేత, పోలీసు బందోబస్తు, ఆర్టీసీ బస్సులు నడిపేలా అధికారులను ఆదేశించామన్నారు. కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో ఒక ఎ.ఎన్.ఎమ్ ను అందుబాటులో ఉంచుతున్నామని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్ రమేష్, డీఈఓ రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ట్రాన్స్కో ఎస్ ఈ జానకి రామ్, రవాణాధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ట్రెజరీ అధికారి చిన సాయిలు, ఆర్టీసీ డిపో మేనేజర్ రవి చందర్, డాక్టర్ నవీన్, తపాలా శాఖ తదితర అధికారులు పాల్గొన్నారు.

నెరవేరిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌వాసుల కల

- - రూ.6.32 కోట్లతో బస్టాండ్, బస్‌బేల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఎన్నో ఏళ్లుగా బస్టాండ్ కోసం ధర్నాలు రాస్తారోకోలు చేసిన ప్రజ్ఞాపూర్ ప్రజల కష్టం తిరబోతుందని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. బుధవారం ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో బస్టాండ్, బస్బే నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అంతకుముందు మంత్రి కాన్వాయ్ నుంచి దిగన తరువాత గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌వాసులు పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బస్టాండ్ నిర్మాణంతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రజలకు ప్రజా రవాణా వ్యవస్థ మరింత మెరుగు పడుతుందన్నారు. స్థానికుల కోరిక మేరకు సీఎం కేసీఆర్ బస్టాండ్ నిర్మాణానికి రూ.2.51 కోట్లు, ప్రజ్ఞాపూర్‌లో బస్‌బే నిర్మాణానికి రూ.3.81 కోట్లు మంజూరు చేశామన్నారు. ప్రజ్ఞాపూర్‌లో త్వరలోనే నిర్మాణ పనులు మొదలవుతాయని పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లలో బస్టాండ్ నిర్మాణం ఒక మోడల్‌గా ఉండాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్పర్సన్ రోజా శర్మ, ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీపీ దాసరి అమరావతి, జడ్పిటిసి వంగ మల్లేశం, మున్సిపల్ చైర్మన్ ఎన్. సి రాజమౌళి,వైస్ చైర్మన్ జకీయోద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, కౌన్సిలర్లు చందు,బలమణి, మార్కంటి వరలక్ష్మి కనకయ్య, పంబాల అర్చన శివకుమార్, శ్యామల,రజిత,విద్యారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, పాల్గొన్నారు.

రింగు రోడ్డుకు వరకు రోడ్డు వేయాలని మంత్రికి వినతి

ప్రజ్ఞాపూర్ గ్రామం నుండి ముట్రాజ్ పల్లి రింగ్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని మంత్రి హరీశ్ రావుకి ప్రజ్ఞాపూర్ గ్రామస్తులు, రైతులు వినతిపత్రం అందజేశారు. పొలం పనులకు వెళ్లాలంటే వర్షాకాలంలో చాలా ఇబ్బంది అవుతుందని మంత్రికి విన్నవించారు. సుమారు 200 మంది రైతులు పొలం సాగు చేసుకుంటున్నారని ప్రజా రవాణా కోసం రోడ్డు చాలా అవసరమని పేర్కొన్నారు. వెంటనే సమస్య పరిష్కరించి రోడ్డు మంజూరు కోసం నిధులు మంజూరు చేయాల్సిందిగా మంత్రి హరీశ్ రావు ను కోరారు.

గంగమ్మకు జల హారతి పట్టిన మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండలంలోని పెద్దవాగు కాళేశ్వరం జలాలతో కళకళలాడుతోంది. పెద్దోల బంగ్లాకాడి చెక్ డ్యామ్ వద్ద రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, సిద్దిపేట,సంగారెడ్డి జడ్పీ చైర్మన్లు రోజాశర్మ, మంజుశ్రీ జయపాల్‌రెడ్డి బుధవారం గంగమ్మకు జల హారతి పట్టారు. అంతకు ముందు మండల కేంద్రమైన నంగునూరులో బాబుజగ్జీవన్ రామ్ విగ్రహం, తెలంగాణ తల్లి విగ్రహం, ఛత్రపతి శివాజీ విగ్రహం, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోల సునిత మహేందర్ గౌడ్,సొసైటి చైర్మన్ కోల రమేశ్ గౌడ్,నంగునూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు బద్దిపడగ కిష్టారెడ్డి, వెంకట్ రెడ్డి, రహీం పాషా తదితరులు పాల్గొన్నారు.



బావిలో పడి ఇద్దరు యువకుల మృతి





నవతెలంగాణ- చేగుంట

చేగుంట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్‌లో సింగిల్ ఫేస్ మోటార్ దించే క్రమంలో బావిలో పడి ఇద్దరు యువకులు మృతి చెందారు. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆ గ్రామానికి చెందిన మైసమ్మగారి స్వామి(25), బాయ్‌కాడి ప్రవీణ్(20) మంగళవారం రాత్రి బావిలో మోటార్ దించే క్రమంలో ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందాడు. మైసమ్మ గారి స్వామి కూడా బావిలో పడి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

ఇంటి పైకప్పు తొలగించి చోరీ

- లక్ష్మీపూర్‌లో గుర్తు తెలియని వ్యక్తుల బీభత్సం
- రూ.5 వేల నగదు, ద్విచక్ర వాహనం అపహరణ



నవతెలంగాణ-బెజ్జంకి

రాత్రిపూట ఇంటి పైకప్పు తొలగించి గుర్తు తెలియని వ్యక్తులు బీభత్సం సృష్టించిన చోరీకి పాల్పగిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం గంగిశెట్టి వెంకటరాజం కిరాణ దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి పైకప్పు తొలగించి రూ.5 వేల నగదు అపహరించుకుపోయారని తెలిపారు. ఈ ప్రాంతానికి కొద్ది దూరంలో రెడ్డి కనుకారెడ్డి తన ద్విచక్ర వాహనాన్ని ఇంటి ముందు నిలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు తన వాహనాన్ని అపహరించుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో చోటు చేసుకున్న సంఘటనతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలో అపరిచిత వ్యక్తుల సంచారం, శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఎంతో ప్రాముఖ్యమైనవి అధికారులు చెబుతూనే వాటి నిర్వహణలో లోపాలను పర్యవేక్షించే బాధ్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలో జరిగిన సంఘటన ప్రాంతంలో సీసీ కెమెరాలు పనిచేయక పోవడంతో గుర్తు తెలియని వ్యక్తులను గుర్తించడంలో సమస్యలు తలెత్తుతుంది.

నూతన సాంకేతిక పద్ధతులు అందిపుచ్చుకోవాలి



నవ తెలంగాణ-కొండపాక

వ్యవసాయంలో రైతుల నూతన సాంకేతిక పద్ధతులను అందిపుచ్చుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ తెలిపారు. బుధవారం కొండపాక మండలం రవీంద్ర నగర్ లో భారతీయ వరి పరిశోధన స్థానం హైదరాబాద్‌వారి ఆధ్వర్యంలో డ్రోన్లతో పిచికారీ ఉపయోగంపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. డ్రోన్లతో పిచికారి చేయడం వల్ల రైతులు సమయం, డబ్బులు ఆదా అవుతాయని, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారి చేసి మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. డ్రోన్లతో ఎకరా పొలం ఐదు నిమిషాల్లో పిచికారి చేయవచ్చని అన్నారు. కార్యక్రమంలో, ఆత్మ కమిటీ చైర్మన్ గూడెం కృష్ణారెడ్డి ఆత్మ కమిటీ డైరెక్టర్ భాస్కర్, ఏడిఏ బాబు నాయక్, ఏవో ప్రియదర్శిని, రమ్యశ్రీ, సర్పంచ్లు లింగారావు,రమేష్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ సురేందర్రావు, బారాస గ్రామ అధ్యక్షుడు మల్లేశం, బారాస, సీనియర్ నాయకులు భూపాలు, దేవేందర్ లు,రైతులు మంద ఐలయ్య, కే రాములు, చంద్రయ్య ఉన్నారు.

ప్రజల సహకారంతోనే స్వచ్ఛ దుబ్బాక సాధ్యం



నవ తెలంగాణ-దుబ్బాక

ప్రజల సహకారంతోనే స్వచ్ఛ దుబ్బాక సాధ్యమని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దన్నారు. చెత్తను తడి పొడిగా వేరుచేసి మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందజేయాలని కోరారు.బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నుండి తెలంగాణ తల్లి చౌరస్తా వరకు స్వచ్ఛ సర్వేక్షన్-2023 (స్వచ్ఛ మాషల్ మార్చ్) లో భాగంగా ర్యాలీ తీసిన అనంతరం ప్రతిజ్ఞ చేశారు.వారు మాట్లాడుతూ,తమ ఇళ్ళతోపాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.స్వచ్ఛ దుబ్బాకలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు.కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,ఏఈ పృథ్వీరాజ్,మెప్మా సిఓ రేణుక,ఆర్ పి లు,మున్సిపల్ సిబ్బంది,పలువురు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులకు రిమాండ్



నవతెలంగాణ ఝరాసంగం

మండలంలోని బర్దిపూర్‌లో భూ తగాదాలతో మంగళవారం జరిగిన హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేశం, ఝరాసంగం ఎస్ఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. జహీరాబాద్ రూరల్ సీఐ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం... బర్దిపూర్ గ్రామానికి చెందిన బండమీది రాకేష్ పాత కక్షలు, భూ తగాదాలతో తన సొంత పెద్దనాన్న(చంద్రన్న 60)ను మంగళవారం బర్దిపూర్ అటవీ ప్రాంతంలో దారుణంగా హత్య చేసి తల మొండెం వేరు చేశాడు. ఈ హత్యకు ప్రధాన కారణం గత 15 ఏండ్లుగా వారి మధ్యన ఉన్న భూతగాదాలే అని పోలీసులు తెలిపారు. మతుడి పేరు పై 8 ఎకరాలు బర్దిపూర్ గ్రామ శివారులో.. 4 ఎకరాలు పొట్టిపల్లి గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉండేది. మతుడి పొలాన్ని దున్నితే తమ వాటా తమకు దక్కుతుందని నిందితుడు రాకేష్ అనుకొని ఈ దారుణానికి పాల్పడ్డాడు. ఈ విషయంపై మతుడి భార్య పూలమ్మ ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి నిందితులైన రాకేష్, హత్యకు సహకరించిన తండ్రి రత్నం, మరో యువకుడ్ని కల్లంల కన్న - స్వరాజ్ లను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ -పటాన్‌చెరు/జిన్నారం

సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామీణ రహదారుల అభివద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సి ఎస్ఆర్ నిధులతో అభివద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల చౌరస్తా నుంచి జిన్నారం మండలం కొడకంచి వరకు 6.6 కిలోమీటర్ల మేర నిర్మించ తలపెట్టిన బీటి రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం సాయంత్రం పెద్ద కంజర్ల చౌరస్తా, సోలక్‌పల్లి చౌరస్తాలో స్థానిక ప్రజాప్రతినిదులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.అ నంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. మెరుగైన రహదారి సౌకర్యం ఉన్నప్పుడే శరవేగంగా అభివద్ధి సాధ్యమవుతుందన్నారు. నూతన రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ఒక కోటి 15 లక్షల రూపాయలు మంజూరు చేయగా, జీవిఆర్ ఎంటర్ప్రైజెస్ నుండి 7 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిం దన్నారు. గ్రామాల మధ్య అనుసంధాన రహదారుల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. త్వరితగతిన రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్‌చెరు ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, నాయకులు వెంకటేష్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏడోసారి విష్ణువర్ధన్‌రెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా విష్ణువర్ధన్ రెడ్డి వరుసగా ఏడోసారి ఎన్నికయ్యారు. సంగారెడ్డి జిల్లా కోర్టులో మంగళవారం జరిగిన ఎన్నికల్లో విష్ణువర్ధన్‌రెడ్డిని వరుసగా ఏడవసారి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తనను గెలిపించిన న్యాయవాదులకు విష్ణువర్ధన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. వైస్ ప్రెసిడెంట్‌గా మహేష్, జనరల్ సెక్రెటరీ గా కృష్ణ, జాయింట్ సెక్రెటరీ బాలరాజు, జాయింట్ సెక్రెటరీ ఫర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మాణిక్ రెడ్డి, ట్రెజరర్ గా రాంరెడ్డి, లైబ్రరీ సెక్రటరీ శ్రీనివాస్, లేడీ అరుణ కుమారి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్‌గా రాములు, రామిరెడ్డి, ఎండి జుల్ఫికర్ హుస్సేన్, నాగరాజు, సురేందర్, సతీష్, ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓట్లు వేసి గెలిపించినందుకు బార్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ ప్రయాణం సురక్షితం

నవతెలంగాణ-నారాయణఖేడ్



ఆర్టీసీ బస్సులో ప్రయాణమే సురక్షితమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. ఖేడ్‌లో డిపోలో బుధ వారం నూతన ఫైవ్ స్టార్, ఫైవ్ స్టేజి బస్సు, సూపర్ డీలక్స్ బస్సును ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభి ంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ అవకాశాన్ని ఖేడ్ ప్రాంతీయ ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రయివేటు వాహ నాల్లో ప్రమాణం వద్దు, ఆర్టీసీ ప్రయాణమే ముద్దు అని అన్నారు. ఖేడ్ డిపో మేనేజర్ మల్లేషయ్య, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ ప్రవీణ్ కుమార్, మెకానికల్ ఇంజనీర్ దశరథరావు, ఎంపీ పీ రమేష్ చౌహాన్, వైస్ చైర్మన్ పరశురాం, విజయ బుజ్జి,ఖేడ్ ఎస్ఐ వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ అభిషేక షెట్కర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇన్చార్జి పాండు,శంకర్,శివ శంకర్,సెక్రటరీ బాలయ్య, ఆర్టీసీ అధికారులు, బృందం తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

నవతెలంగాణ-సంగారెడ్డి



నేడు(గురువారం) శ్రీరామనవమిని పురస్కరించుకొని కలెక్టర్ డాక్టర్.శరత్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు జరుపుకోవాలన్నారు. సీతారాముల కళ్యాణం కమనీయ ఘట్టమని, రాముడి జీవితం తరతరాలకు ఆదర్శవంతమన్నారు. సీతారాముల అనుగ్రహంతో అందరూ బాగుండాలని, అందరికీ శుభాలు కలగాలని కలెక్టర్ కోరారు.

లైబ్రరీ మరమ్మతులకు రూ.16.5 లక్షల మంజూరు



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలోని స్థానిక గ్రంథాలయ భవనం మరమ్మతులకు సంబంధించి సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ నుంచి నిధులు మంజూరయ్యాయని జిన్నారం శాఖ గ్రంధాలయ గ్రంథ భాండాగారి తారాసింగ్ నాయక్ తెలిపారు. బుధవారం స్థానిక లైబ్రరీలో ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయ ప్రహరీ నిర్మాణానికి, బాత్రూం నిర్మాణానికి,భవనానికి సంబంధించిన మరమ్మత్తులకు గాను ఈ నిధులు మంజూరయ్యాయన్నారు. నిధులు మంజూరు చేసినందుకు జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌కు సంస్థ అధికార బృందానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

పోషకాహార విశిష్టతను ప్రతీ ఒక్కరికి తెలపాలి



నవతెలంగాణ-సదాశివపేట

పోషకాహార విశిష్టతను ప్రతీ ఒక్కరికి తెలియజేయాలని.. చిరుధాన్యాలను భోజనంగా తీసుకుంటే బాలింతలకు ఆరోగ్యకరమని సీడీపీఓ రేణుక పటేటి అన్నారు. సదాశివపేటలోని సీడీపీఓ కార్యాలయంలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సదాశివపేట ఎంపీపీ యాదమ్మ, ఎంపీడీవో పూజా హాజరై మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందజేసే పౌష్టికాహార విశిష్టతను ప్రతీ ఒక్కరికి తెలియ పరచాలన్నారు. పోషకాలపై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలన్నారు. పిల్లలు ఆరోగ్యం పై సైతం దృష్టి పెట్టాలన్నారు. బలమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

కల్‌బేమల్‌లో రూ.15 లక్షలతో సీసీరోడ్డు

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని కల్‌బేమల్ గ్రామంలో రూ.15 లక్షలతో సీసీరోడ్డు పనులకు బీఆర్ఎస్ మండల వైస్ ప్రెసిడెంట్, సర్పంచ్ మహిపాల్ బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీల అభివృద్ధి కోసం సీసీరోడ్డు నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్ పాటిల్, గ్రామ నాయకులు శంకర్, మారుతి పాటిల్, చంద్రన్న గొల్ల గ్రామస్తులు ఉన్నారు.

మెళుకువలు పాటిస్తే అధిక ఉత్పత్తి సాధించొచ్చు



నవతెలంగాణ-జహీరాబాద్

పంటలు చేతికి వచ్చే సమయంలో రైతులు కొన్ని మెళుకువలు పాటిస్తే అధిక ఉత్తి సాధ్యమని ఏరువాక శాస్త్రవేత్త సరిత అన్నారు. బుధవారం జాహీరాబాద్‌లో యాసంగీ సోయ, రంజోల్‌లో జామ, టమాట, మామిడిలో పండు ఈగ నివారణ చర్యల్లో భాగంగా లింగా ఆకర్షక బుటలు, ట్రాప్స్ అమర్చి అవగాహన కల్పించారు. జామ తోటల్లో పూత రాలకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, రైతులు సంగా రెడ్డి, మల్లి ఖార్జున్, మల్లారెడ్డి, ఫిరోజ్ మానేప్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డుకు వాటర్ క్యూరింగ్

నవతెలంగాణ-కొండాపూర్



మండల పరిధిలోని మనసాని పల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లకు బుధవారం వాటర్ క్యూరింగ్ పనులు చేపట్టారు. అయితే రోడ్డు నిర్మించి 20 రోజులు కూడా కాకముందే కంకర తేలుతున్నదని బుధవారం నవతెలంగాణ పత్రికలో 'నాసిరకంగా సీసీరోడ్లు' పేరిట కథన ప్రచురితమైంది. దీనికి స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ వెంటనే స్పందించి సీసీరోడ్డుపై వరిగడ్డి వేయించి వాటర్ క్యూరింగ్ పనులు చేపట్టారు. కాగా సమస్యను వెలికి తీసి పరిష్కారానికి కృషి చేసిన నవతెలంగాణకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని గంగ్వార్ సర్పంచ్ బెర్ల జయశ్రీ నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకర్ల సమావే శంలో మాట్లాడుతూ.. ఎస్డీపీ, ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో గ్రామంలో 580 మీటర్ల మేర సీసీరోడ్డు పనులు ముమ్మురంగా సాగుతున్నాయన్నారు. ప్రత్యేక చొరవతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నా మన్నారు. గతంలో సీసీ రోడ్డు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడేవారని.. ఈ రోడ్డు పనులతో ఆ ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. గ్రామస్తులు సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానన్నారు.

గొల్లగూడెంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-సదాశివపేట



మండలంలోని గొల్లగూడెం గ్రామంలో కంటి వెలుగు పథకాన్ని స్థానిక సర్పంచ్ మునిగే నవీన్, ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్యలు బుధ వారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంధత్వ నిర్మూలనకే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని.. ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సునీత సుధాకర్, పార్టీ మండలాధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, యువ నాయకులు చింతా సాయి నాథ్, ఉప సర్పంచ్ సప్న శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షులు సర్వేశం, అశోక్, మల్లేశం, సత్యనారాయణ ఎస్టీసెల్ అధ్యక్షులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం



నవతెలంగాణ-ఝరాసంగం

చిన్నపిల్లలకు పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని.. తద్వారా పిల్లలకు బరువుకు తగిన ఎదుగుదల అనేది ఉంటుందని మేదపల్లి సర్పంచ్ పరమేశ్వర పాటిల్ అన్నారు. బుధవారం మేదపల్లిలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడి కేంద్రంలో చిన్నపిల్లలకు ఆటపాటలతో పాటు చిరుధాన్యాలు, మెరుగైన పోషకాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ మహ్నతమ్మ, 7200 జహీరాబాద్ ఇంచార్జి నర్సింలు, యువకులు ప్రశాంత్, మజర్, మల్లన్న, ప్రవీణ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ పేరుతో ఝూటామాటలు

- తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ
- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-కంగ్టి



డబుల్ ఇంజన్ పేరుతో తెలంగాణ ప్రజలకు ఝూటా మాటలు చెబుతూ బీజేపి ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని తడ్కల్ ఫంక్షన్‌హాలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను మరోమారు గెలిపిస్తాయన్నారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. అయితే డబుల్ ఇంజిన్ పేరు చెప్పి ఇక్కడి ప్రజలను బీజేపీ మోసం చేస్తున్నదని.. అయినా వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఖేడ్ అభివృద్ధి చెందిందన్నారు. ఈ విషయా లన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించా రు. ఈ కార్యక్రమంలో తడ్కల్ సర్పంచ్ మనోహరరావు, రైతు సమన్వయసమితి మండలాధ్యక్షులు కోట అంజనేయులు, వెంకట్‌రెడ్డి, మండలాధ్యక్షులు ఏష్కి గంగారం, మాజీ అధ్యక్షులు వశ్వనాథ్, రాజుపాటిల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంతకుముందు కంగ్టి నుంచి బోర్గిమీదుగా జిల్లా సరిహద్దు వరకు రూ.1.83 కోట్ల నిధులతో బిటి రోడ్డు పనులను ప్రారంభించారు. అంతేకాకుండా.. బోర్గిలో మనఊరు-మనబడి పనులు పూర్తికాడంతో ప్రారంభించారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఏప్రిల్ 1వ తేదీన జరిగే పార్టీ మండల ఆత్మీయ సమ్మేళనంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు పిలుపునిచ్చారు. ఇందుకు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలన్నారు. ఈ మేరకు బుధవారంఎస్ఎస్‌వి రెస్టారెంట్‌లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీ న్యాల్‌కల్ మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకెళ్లాలని సూచించారు. ఏప్రిల్ 1న ఉదయం 11 గంటలకు ఎస్ఎల్ఆర్ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ, పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జ్ వెంకట్రాంరెడ్డి హాజరవుతారన్నారు. 20 గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. వైస్ ఎంపీపీ గౌసోద్దిన్, రాజ్‌కుమార్, సొసైటీ డైరెక్టర్ ప్రవీన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్, మండల సీనియర్ నాయకులు, బి.భాస్కర్, నరసిం హారెడ్డి, పాండురంగారావు పాటిల్, బసవరాజ్ పాటిల్, రవికుమార్ , బెర్ల నిరంజన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మహిపాల్, ఈశ్వర్, పీటర్, భూమా రెడ్డి, పీటర్, గౌసోద్దీన్, ఇమ్రాన్, సుధాకర్‌రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు



మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాటా సుధా రాణి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని ఇస్నాపూర్‌లో సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కాట సుధా రాణి, ఎంపీపీ సుష్మ శ్రీ, జడ్పిటిసి సుప్రజ, ఉప సర్పంచ్ శోభ తదితరలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ.. నేటి మహిళలు అన్ని రంగాల్లో ప్రగతి సాధించి ముందు వరసలో ఉండటం హర్షించదగ్గ విషయమన్నారు. గడ్డం బాలమణి శ్రీశైలం మాట్లాడు.. మహిళలు ఎక్కడ పూజింపబడతారో అక్కడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళ వార్డు సభ్యులు, అంగన్ వాడి టీచర్లు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యురాళు, పలువురు గ్రామ మహిళలను ఘనంగా సంబం ధించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు హనుమంతు, వార్డు సభ్యులు రాహుల్ రెడ్డి, నారాయణదాసు, వనిత, బండ సోనీ తదితరులు పాల్గొన్నారు.

అదానీని రక్షించడానికే రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు



నవతెలంగాణ-పటాన్‌చెరు

అదానీని రక్షించడానికే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాని రద్దు చేశారని ఐఎన్టియూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి ఆరోపించారు. రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సేవ్ డెమొక్రసి ప్లకార్డులతో ప్రధాని మోడీ, బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019లో కర్ణాటక ఎన్నికల ప్రచారంలో భాగంగా.. నీరవ్‌మోడీ, లలిత్ మోడీలు దేశ సంపదను కొల్ల గొట్టి విదేశాలకు పారిపోతున్నా ప్రధాని మోడీ ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని.. ఆ మోడీలకు ఈ మోడీకి ఏమైనా సంబంధాలు ఉన్నాయా అని రాహుల్ గాంధీ ప్రశ్నించారన్నారు. నాటి విషయాన్ని సాకుగా తీసుకుని మోడీ వంశానికి అన్యాయం జరిగిందని కోర్టులో కేసు వేయగా.. మార్చి పదో తేదీన రాహుల్ గాంధీకి రెండేండ్ల జైలు శిక్ష వేశారని గుర్తు చేశారు. అయితే పై కోర్టుకు అప్పీల్‌కు వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ.. కక్ష కట్టి రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేశారన్నారు. ఇది రాజ్యాంగ హక్కులను పూర్తిగా అణిచివేయడమే అని అన్నారు. అదానీ గ్రూపుల్లో జరిగిన అవకతవకలపై జేపీసీ కమిటీ వేసి నిగ్గు తేల్చాలని రాహుల్ గాంధీ పట్టుబట్టడంతోనే.. కక్ష కట్టి మోడీ ప్రభుత్వం ఇలా చేసిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రపతి కలుగజేసుకొని సభ్యత్వ రద్దును వెంటనే విరమించుకొని రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదగిరి, గోపాల్, వడ్డే సంతోష్ రాజు, మహేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 14 నుంచి ఇంటింటికి సీపీఐ

నవతెలంగాణ-నారాయణఖేడ్



వచ్చెనెల 14 నుంచి ఇంటింటికి సీపీఐ అనే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్.ఆనంద్ తెలిపారు. బుధశారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇంటింటికి సీపీఐ అనే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ ఇంటిలో సీపీఐ గొంతు వినిపించాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీజేపీకి ప్రజలు తొందరలోనే బుద్ధి చెబుతారన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడ ఉపాధి అవకాశాలు లేకపోవడంతో.. యువత మొత్తం హైదరాబాద్ ప్రాంతానికి వెళ్లి ఉపాధి పొందుతున్నారన్నారు. అలాగే సాగు, తాగునీరు కూడా కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందిగా ఉందన్నారు. అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సిహెచ్ అశోక్, ప్రవీణ్ కుమార్, టి కుమార్, బి ఇసాక్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సాల్మన్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సాల్మన్ ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక కోట ఆవరణలో జరిగిన ఎన్నికల్లో ప్రత్యర్థి వెంకట్‌రామ్‌రెడ్డిపై ఆరు ఓట్ల మెజారిటీతో సాల్మన్ గెలుపొందినట్టు ఎన్నికల అధికారి గోపాల్ తెలిపారు. జహీరాబాద్ మున్సిఫ్ కోర్టు బార్‌లో మొత్తం 55 మంది ఓటర్లు ఉండగా.. 54 ఓట్లు పోలయ్యాయి. వెంకటరామిరెడ్డికి 24 ఓట్లు రాగా సాల్మన్‌కు 30 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షుడిగా పి మనేన్న, ప్రధాన కార్యదర్శిగా సంతోష్ కుమార్ సాగర్, జాయింట్ సెక్రటరీ గా మహదేవ్, కోశాధికారిగా బి.గోపాల్ ముదిరాజ్, సభ్యులుగా సోమశేఖర్ పాటిల్ , ఏ.సందీప్ కుమార్ లు ఎన్నికయ్యారు. అనంతరం సోలమన్ మాట్లాడుతూ.. అడ్వకేట్ బార్ అసోసి యేషన్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదులు నాతనియల్,గోపాల్ క్రిష్ణ, రాధ క్రిష్ణ,బాబు, సయ్యద్ అహ్మద్,అబ్దుల్ సమి,జుబైర్ అహ్మద్, షకీల్, అనూష, బజ్జమ్మ, అంజయ్య, ఉమరాణి, జగదీష్, షేక్‌అయుబ్, శశికాంత్, చంద్రశేఖర్ పాటిల్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల అధికారి గా బి.గోపాల్, సహాయ ఎన్నికల అధికారిగా ఎం.రుద్రయ్య స్వామి నిర్వహించారు.

సాయమోళ్ల నర్సింగ్ రాజ్‌కు దళితరత్న అవార్డు



నవతెలంగాణ-హత్నూర

ఆల్ ఇండియా సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయమోళ్ల నర్సింగ్ రాజ్ దళితరత్న అవార్డును అందుకున్నారు. హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ వికలాంగుల వయోజనుల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా నర్సింగ్ రాజ్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నర్సింగ్ రాజ్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన సంఘం ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం దళిత ఉద్యమాలకు శ్రీకారం చుడుతూ.. దళిత హక్కుల కోసం సామాజిక ఉద్యమం కొనసాగిస్తూ నేడు ఈ అవార్డును అందుకున్నట్టు గుర్తు చేశారు. తన సేవలను గుర్తించి అవార్డు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో దళిత ఉద్యమాలకు శ్రీకారం చుడతానన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాజీ చైర్మెన్ చంద్రయ్య, రాష్ట్ర అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య,జిల్లా అధ్యక్షులు బాబ్రాజ్, మురహరి,మొగులయ్య తదితరులున్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలోఎమ్మెల్యే జీఎంఆర్

నవతెలంగాణ-గుమ్మడిదల



ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను మరోమారు అధికారంలోకి తీసుకువస్తాయని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్ అధ్యక్షతన గుమ్మడిదల మండల కేంద్రంలోని చంద్రారెడ్డి గార్డెన్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొని మా ట్లాడారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నావ న్నారు. ఇప్పటికే మండలంలో ప్రధాన సమస్యలు పూర్తిగా పరిష్కరించామని.. ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు మిగిలిఉంటే.. వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని నాయకులకు సూచించారు. మండలంలో ప్రధాన సమస్య అయిన గుమ్మడిదల కానుకుంట రహదారి పనులకు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. త్వరలోనే ఎన్నికల సమయం ఆసన్నం కానుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలు ప్రతీ ఇంటికి చేరుతున్నాయన్నారు. కాబట్టి మూడో సారి కూడా బీఆర్ఎస్సే అధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను గజ మాలలతో ఘనంగా సన్మానించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కష్టపడి పని చేస్తున్నారన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆల యాలకు, రహదారులకు సొంత నిధులతో పెద్దపీట వేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయ భాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్, ఎంపీటీసీలు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, చీదు పద్మ కొండల్‌రెడ్డి, సంఘం రాజ్యలక్ష్మి, బుద్దుల పార్వతమ్మ లక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచులు చిమ్ముల నరసింహారెడ్డి, ఆలేటి నవీన శ్రీనివాస్ రెడ్డి, అభిశెట్టి రాజశేఖర్, కంచర్ల శ్రీనివాస్, దోమడుగు శంకర్, బానోవత్ ఆంజనేయులు, గడ్డం హనుమంత రెడ్డి, సుంచు రేణుక స్వామి, శ్యామల వాసవి దామోదర్ రెడ్డి, నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఆంగ్లంపై పట్టు.. ప్రగతికి మెట్టు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పాఠశాల విద్యార్థులు ఆంగ్లంతో పాటు గణిత శాస్త్రంపై కూడా పట్టు సాధిస్తే భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించవచ్చని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ విద్యార్థులు అన్నారు. రుద్రారంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, వారి ఖాళీ సమయంలో వారానికి రెండు రోజులు ఆంగ్లం, గణితశాస్త్రాలను గీతం బీఎస్సీ విద్యార్థులు బోధిస్తున్నట్టు అధ్యాపక సమన్వయకర్త పి.నరసింహ స్వామి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. దీనితో పాటు పదో తరగతి తరువాత ఏ విద్యను అభ్యసించాలనే దానిపై చాలామంది పాఠశాల విద్యార్థులకు అవగాహన లేదని, వారి అభిరుచి తగ్గ మార్గదర్శనం బీఎస్సీ విద్యార్థులు చేస్తున్నట్టు చెప్పారు. కోవిడ్ లాక్ డౌన్ సమయంలో పాఠశాలలు మూతపడడంతో విద్యార్థుల చదువుపై ప్రభావం పడిందని, మరీ ముఖ్యంగా ఆంగ్లం, గణితాలపై ఆ ప్రభావం ఉంద న్నారు. ఆ లోటును కొంతవరకైనా పూడ్చే లక్ష్యంతో గీతం సైన్స్ విద్యార్థులు గతేడాది నుంచి ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం కొంత సమయాన్ని కేటాయిస్తున్నట్టు తెలిపారు. ఆంగ్లంతో పాటు ప్రాథమిక గణిత నైపుణ్యాలను బోధించే ఆలోచనతో బీఎస్సీ విద్యార్థులు ముందుకొచ్చారన్నారు. తమను ప్రతీ ఒక్క పాఠశాల విద్యార్థి ఎంతో ఆప్యాయంగా స్వాగతించారని, తాము బోధిస్తున్నంతసేపూ వారు ఉత్సుకతతో విన్నట్టు బీఎస్సీ చివరి ఏడాది విద్యార్థులు రోహిత్, లింగేష్, సూర్య, కృష్ణ, భావన, షాజియాలు అభిప్రాయపడినట్టు ఆయన తెలిపారు. విద్యాబో ధనతో పాటు జామెట్రీ కిట్లను కూడా బహుకరించామన్నారు. మరికొందరు విద్యార్థులు కూడా తమ వీలునుబట్టి ఈ కార్యక్రమంలో పాల్గొంటామని ముందుకొస్తున్నారని, ఇతర ప్రభుత్వ పాఠశాల పిల్లలకు కూడా ఇది సహాయపడొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు తమ విద్యార్థులను స్వాగతించి, తగు ఏర్పాట్లు చేస్తున్నట్టు డాక్టర్ స్వామి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలి

- శివంపేట సర్పంచ్ రాజిరెడ్డి, పాఠశాల చైర్మెన్ కాళిదాసు
- విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



నవతెలంగాణ-పుల్కల్

విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని శివంపేట సర్పంచ్ రాజిరెడ్డి అన్నారు. చౌటాకూర్ మండల పరిధిలోని శివంపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతీ ఒక్కరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ మేరకు పాఠశాలలో విద్యనభ్యసించిన 70 మంది పదో తరగతి విద్యార్థులకు ఆయన సొంత ఖర్చుతో పరీక్ష సామగ్రిని బుధవారం ఉచితంగా అందజేశారు. అంతేకా కుండా గత 45రోజులుగా పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట స్నాక్స్‌ను కూడా తన సొంత ఖర్చుతో అందించారు. ప్రతీ ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలనే ఉద్దేశంతో అన్ని రకాల పరీక్ష సామగ్రిని ఉచితంగా అందిం చామన్నారు. దీంతో





ఆయనకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా ర్థులు ప్రత్యేక అభినంద నలు తెలిపారు. కాగా ఎస్ఎంసి చైర్మెన్ కాళిదాసు పదో తరగతి విద్యా ర్థులకు జామెట్రీ బాక్సులను తన సొంత ఖర్చుతో అందించారు. కాగా ఇలాంటి మంచి పనులు ఇకముందు కూడా కొనసాగేలా చూస్తామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాకమిటీ చైర్మన్ కాళిదాసు, విద్యార్థులు పాల్గొన్నారు

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-సంగారెడ్డి




పట్టణంలోని స్థానిక శాంతి నగర్‌లో గల సెయింట్ ఆంథోని పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలతో, ఆటా పాటలతో ప్రాంగణమంతా మారుమోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్‌స్పిరేషనల్ స్పీకర్ 'గంప నాగేశ్వరరావు' హాజరై మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్న సందర్భంలో.. వారికి భయాన్ని తొలగించి పరీక్షలు ఎట్లా రాయాలని, మంచి మార్కులు ఎట్లా సాధించాలో సూచించారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు పరీక్షలను ఎలా ఎదుర్కోవాలో వివరంగా విశ్లేషించారు. కార్యక్రమంలో విద్యా సంస్థ డైరెక్టర్ ఈ సాల్మోన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఈ కరుణాకర్రెడ్డి, విద్యాసంస్థ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ఈ జయబాల రెడ్డి ,విద్యా సంస్థ అకాడమిక్ డైరెక్టర్ ఈ విజయ్ కుమార్‌రెడ్డి, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఈ అరుణ విజయ్ కుమార్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు తైబజార్ వేలం పాట

నవతెలంగాణ-జహీరాబాద్

స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో రేపు(శుక్రవారం) తైబజార్ వేలం పాట నిర్వహిస్తున్నట్టు మున్సిపల కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. వేలం పాటలో పాల్గొనాలని అనుకునేవారు పెద్ద సంఖ్యలో హాజరై మున్సిపల్ ఆదాయ పెంపునకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



కోర్టు ఆవరణలో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని మున్సిప్ కోర్టు ఆవరణలో బుధవారం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిప్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి అనిత హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని కోర్టుకు వచ్చే కక్షిదారులకు నీటి దాహం తీర్చడానికి మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజిరెడ్డి, న్యాయవాదులు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, స్వరూప, కోర్టు సూపరింటెండెంట్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు



నవతెలంగాణ-చేగుంట

పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ మాసుల శ్రీనివాస్ హాజరైనారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట, పాటలతో వీడుకోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, సర్పంచి మంచి కట్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాధా, సరస్వతి, రాజేశ్వర్, మాధవి, చల్లా లక్ష్మణ్, వెంకటేష్, చక్రధర్ శర్మ, శారద, సుధాకర్ రెడ్డి, రాథోడ్, భవాని, లలిత రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా పోచారం అభయారణ్యం

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్ రూరల్

మెదక్, కామారెడ్డి జిల్లా సరిహద్దులో గల పోచారం వన్యప్రాణి అభయారణ్యం, పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు తగు చర్యలు తీసుకుం టున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బుధవారం పోచారం అభయారణ్యంను సందర్శించి కామారెడ్డి, మెదక్ నీటిపారుదల శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్లు, అటవీ, రెవిన్యూ శాఖల అధికారులు, పర్యాటక శాఖ ఓ.ఎస్.డి. అధికారులతో సమావేశమయ్యారు. ఇరిగేషన్, రెవిన్యూ భూములు ఏ ఏ జిల్లా పరిధిలో ఎంత మేర ఉన్నాయో పరిశీలించారు. మెదక్ జిల్లా వైపు ఉన్న 8 ఎకరాల రెవెన్యూ శాఖ సంబంధించిన భూమిని, ప్రాజెక్టు మధ్యలో ఐలాండ్ వద్ద గల 15 ఎకరాల కామారెడ్డి జిల్లాకు చెందిన భూమిని పర్యాటకశాఖకు అప్పగించి పర్యాటకులను ఆకర్షించే విధంగా కాటేజీల నిర్మాణం, కన్వెన్షన్ సెంటర్, టాయిలెట్స్, పార్కింగ్, లైటింగ్, బోటింగ్, ట్రెక్కింగ్, అడ్వెంచర్ గేమ్స్ వంటి అన్ని సౌకర్యాలను పర్యాటక, అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టి పోచారం ప్రాజెక్టును అభివృద్ధి పరచడం జరుగుతుందని అన్నారు. కాగా కామారెడ్డి జిల్లా పరిధిలో 3 ఎకరాలలో ఉన్న అతిధి గృహం పరిసర ప్రాంతాలను పర్యాటకులకు అనువుగా అభివృద్ధి పరచనున్నారు. అదేవిధంగా పర్యావరణ అభివృద్ధిలో ఫారెస్ట్ ప్లస్ 2.0 కార్యక్రమం క్రింద బయో టాయిలెట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ ప్లస్ రీజనల్ డైరెక్టర్ సాయిలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పర్యావరణ అభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాలు, నేచర్ ఎడ్యుకేషన్ శిబిరాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, పర్యాటక శాఖ ఓఎస్.డి. సత్యనారాయణ, నీటిపారుదల ఎస్ఈ యేసయ్య, కామారెడ్డి ఎస్ఈ విద్యావతి, ఈఈ శ్రీనివాస్ రావు, డి.ఎఫ్.ఓ. రవి ప్రసాద్, ఆర్.డి.ఓ. సాయి రామ్, హవేళిఘనాపూర్ తహశీల్దార్ నవీన్ కుమార్, ఎఫ్ఆర్ఓ. మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మెదక్ రూరల్

తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని మెదక్‌లో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీ ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల కోసం ఆ నాడు స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. స్థాపించిన 9 నెలలల్లోనే అధికారంలోకి వచ్చి పేదల అభ్యున్నతికి పాటు బడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఫ్జల్,లక్ష్మణ్ యాదవ్, బొజ్జ పవన్, కరీం, సాయిబాబా పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

బ్యాంకు మేనేజర్



నవతెలంగాణ-నిజాంపేట

బ్యాంకులు ఇచ్చే రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, వాటి ద్వారా చక్కగా ఉపాధి పొందాలని నిజాంపేట ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ మురళీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని నస్కల్, నందగోకుల్, నగరం. గ్రామాల్లో ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీం ద్వారా మంజూరు, గ్రౌండింగ్ అయిన యూనిట్లను బుధవారం సందర్శించారు. డిఆర్డిఏ -సెర్ప్ ద్వారా ఏపీజీవీబీ నిజాంపేట బ్రాంచ్ ద్వారా ఐదుగురికి మంజూరి చేయడం జరిగిందన్నారు. అందులో 3 గ్రౌండ్ అయ్యాయని, ఇంకా 2 గ్రౌండ్ కావాల్సి ఉన్నాయన్నారు. ఇంకా ఒకటి మంజూరి చేయాల్సి ఉందన్నారు. రుణాలను సద్వినియోగం చేసుకువాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటస్వామి, సీసీ స్వరూప లబ్ధిదారులు పాల్గొన్నారు.

భక్తులకు భద్రాద్రి కల్యాణ తలంబ్రాలు



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా భక్తులకు భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలను అందించడం జరుగుతుందని నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మార్కెటింగ్ అధికారి మారుతి తెలిపారు. బుధవారం ఆయన పెద్దశంకరంపేటలో పర్యటించి పలువురు భక్తులతో భద్రాద్రి తలంబ్రాలను బుకింగ్ చేయించారు. 2వ తేది వరకు ఈ బుకింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. పెద్దశంకరంపేట లాజిస్టిక్ పరిధిలో మొత్తం 500లకు పైగా బుకింగ్‌లు సేకరించామని, ఆసక్తి గల వారు పెద్దశంకరంపేట ప్రయాణ ప్రాంగణంలో సంప్రదించాలని సూచించారు. భక్తుల కోసం ఆర్టీసీ కల్పిస్తున్న ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో వీడ్కోలు



నవతెలంగాణ-చేగుంట

విద్యార్థులు చక్కగా చదివి ఏప్రిల్ 3 నుంచి జరుగుతున్న వార్షిక పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని, పాఠశాల కరస్పాండెంట్ జి.చంద్రశేఖర్ విద్యార్థులు సూచించారు. చేగుంట పట్టణ కేంద్రం శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం డైరెక్టర్ లింగమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఇష్టంతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని కరస్పాండెంట్ జి చంద్రశేఖర్ సూచించారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పరీక్ష ప్యాడ్స్, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నాగరాజు, లింగమూర్తి రామకృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ సురేష్, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామిని దర్శించుకున్న బండారి గంగాధర్



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన సేవా రత్న అవార్డు గ్రహీత బీఆర్ఎస్ పార్టీ శివంపేట మండల కోశాధికారి బండారి గంగాధర్ బుధవారం శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నట్లు బండారి గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బండారి యాదగిరి. బండారి నాగేష్, సంతోష్, గొల్ల శ్రీశైలం, పెద్దపులి సతీష్, క్రాంతి ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి ఎంపీటీసీ విరాళం



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

మనోహరాబాద్ మండలం పరికిబండ గ్రామంలో గల అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధి, అయ్యప్ప మాలదారుల భక్తుల కోసం ఎంపీటీసీ చింతల శ్రీలత ఆనంద్ రూ.51 వేల విరాళాన్ని అందజేశారు. బుధవారం యావాపురం శివకుమార్ గురుస్వామికి తన సొంత డబ్బు రూ.51 వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ చింతల శ్రీలత ఆనంద్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం తాను కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ చింతల శ్రీలత ఆనంద్‌కు అయ్యప్పస్వామి దీవెనలు ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యావాపురం రాజశేఖర్ గౌడ్, బౌరంపేట నాగేష్, మాజీ సర్పంచ్ కాయితయ్య, నాయకులు బుల్లెబోయిన నర్సింలు, నరహరి, కుమ్మరి నాగేష్, తలారి రమేష్, వడ్ల నారాయణ చారి, వడ్ల సురేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

పదవ తరగతి ప్రతి విద్యార్థికి ఒక మైలురాయిలాంటిదని, ప్రతి విద్యార్థి ఉన్నత చదువలను చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని గ్రామ ఉపసర్పంచ్ హరీష్‌గౌడ్ సూచించారు. బుధవారం పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి గ్రామ ఉపసర్పంచ్ హరీష్‌గౌడ్ పాల్గొని ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతను సాధించడంతో పాటు ఉన్నత చదువులను చదివి గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కె. నగేష్, నాయకులు కొంతం రవి, నక్కలపల్లి రమేష్, ప్రదానోపాధ్యాయురాలు శారధ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన విద్యార్థులు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ముంబాయికి చెందిన సెలబ్రేషన్ ఆఫ్ సెలక్షన్స్ జాతీయ స్థాయిలో నిర్వహించిన రంగోత్సవ్ సెలబ్రేషన్స్‌లో భాగంగా పెయింటింగ్ పోటీలలో మనోహరాబాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటి జాతీయ స్థాయిలో బహుమతులను పొందారు. మనోహరాబాద్ జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు బహుమతులను పొందారు. అందులో ఇద్దరు సెక్యూలర్ పర్మామెన్స్ అవార్డు మెమోంటోతో పాటు సర్టిఫికేట్లు, ఐదుగురు విద్యార్థులు ఎమర్జింగ్ యూత్ ఆర్టిస్ట్ మెడల్స్‌ను, సర్టిఫికేట్‌ను, ఇద్దరు విద్యార్థులు కన్సోలేషన్ అవార్డులను గెలుపొందారు వారికి బుదవారం పాఠశాల ప్రదానోపాధ్యాయులు వెంకటస్వామి, చిత్రలేఖన ఉపాధ్యాయులు బ్రహ్మచారిలు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో బహుమతులను గెలుపొందడం పాఠశాల, జిల్లాతో పాటు రాష్ట్రానికి, జిల్లాకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకువచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రశాంతమైన వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు

జిల్లా విద్యాధికారి రాధా కిషన్



నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రశాంతమైన వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లను మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈఓ యాదగిరి స్థానిక సర్పంచి భాగ్యలక్ష్మిలతో కలిసి పాల్గొన్నారు. అక్కడే ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షలు నిర్వహించే సెంటర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ రాధా కిషన్ మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాలో 69 సెంటర్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా 10,700 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరవుతారన్నారు. విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లకు గురికాకుండా విద్యుత్ సౌకర్యం ఫ్యాన్లు టాయిలెట్స్ మంచినీటి సౌకర్యం ప్రథమ చికిత్స వంటి వాటిని పరీక్ష హాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 69 సూపరింటెండెంట్లు, 69 మంది డిపార్ట్మెంటల్ అధికారుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు పరీక్ష హాల్‌కు సమయానుకూలంగా హాజరయ్యేలా చూడాలని సంబంధిత ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఎంఈఓ యాదగిరిలకు సూచించారు.

చిన్నఘనపూర్ సీఈఓను విధుల్లోకి తీసుకోవాలి

డీసీఓను కలిసి వినతి పత్రం అందజేసిన రైతులు



నవతెలంగాణ- కొల్చారం

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చిన్నఘనపూర్ సీఈఓ సత్యనారాయణ రెడ్డిని వెంటనే విధుల్లోకి తీసుకొని బాధ్యతలు అప్పగించాలని చిన్నఘనపూర్ సహకార సంఘం రైతులు బుధవారం డీసీఓ కరుణను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా చిన్న ఘనపూర్ సహకార సంఘం సీఈఓగా కొనసాగుతూ వస్తున్న సత్యనారాయణ రెడ్డిని పాలక మండలి సభ్యులు ఏకపక్ష నిర్ణయంతో సీఈఓను విధుల నుంచి తొలగించారని తెలిపారు. గత మూడు నెలల క్రితం జిల్లా డీసీసీబీ అధికారులు సత్యనారాయణ రెడ్డికి తిరిగి సీఈఓగా పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారన్నారు. అధికారుల ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోని కొందరు పాలక మడలి సభ్యులు విధుల్లోకి రాకుండా అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. రైతులకు అన్నివేళలా సహాయ సహకారాలు అందించే సీఈవో సత్యనారాయణ రెడ్డిని ఇప్పటికైనా విధుల్లోకి తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన డిసిఓ కరుణ సంఘాన్ని సందర్శించి సమస్యను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించాలి



నవతెలంగాణ-మెదక్ టౌన్

స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా మెదక్ పురపాలక సంఘం కార్యాలయం నందు స్వచ్ఛ్ ఉత్సవ్ మాషల్ మార్చ్ 2023 ర్యాలీ జెండాను మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి బస్ డిపో వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పట్టణాన్ని చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్లాస్టిక్ కవర్లకు బదులు జౌలి సంచిని వాడి పూర్తిగా ప్లాస్టిక్‌ను నిర్మూలించాలని తెలిపారు. ఆర్పీలు ప్రజలతో మమేకమై ఇంట్లో వెలువడే తడి చెత్త నుంచి ప్రతి ఒక్కరు కంపోస్ట్ ఎరువు తయారు చేసే విధంగా ప్రతి ఇంటికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ర్యాలీలో కౌన్సిలర్లు బీమరి కిషోర్ కుమార్, సమియోద్దీన్, లక్ష్మీనారాయణ గౌడ్, కోఆప్షన్ సభ్యులు హెూమర్, మున్సిపల్ కమిషనర్ ఎస్ వి జానకిరామ్ సాగర్, డిప్యూటీ ఇంజనీర్ మహేష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మహేష్, సునీత, మెప్మా టిఎంసి, ఆర్‌పిలు, మహిళలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో ఆదుకుంటున్న సీఎం కేసీఆర్

జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మెరుగైన వైద్యం కోసం కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి ఒక్కరిని సీఎంఆర్ఎఫ్‌తో ఆదుకుంటున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని ఐదుగురు లబ్ధిదారులకు సుమారు రెండు లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు కాగా బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేసి మెరుగైన వైద్య సేవలను అందజేస్తున్నట్లు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నె నాగరాజు, పోకల్‌కార్ రతన్‌లాల్, సుధాకర్, పాండుగౌడ్, నరేష్‌బాబు, బాలాగౌడ్, మహబూబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరి పంటలను పరిశీలించిన ఏడీఏ



నవతెలంగాణ-చేగుంట

యాసంగి వరి పంటలో అగ్గి తెగుళ్లు, మెడ విరుపు తెగుళ్లను రైతులు ముందుగా గమనించాలని, వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనల పాటించాలని రామయంపేట ఏడిఏ వసంత సుగుణ అన్నారు. చేగుంట మండలంలోని బోనాల గ్రామంలో బుధవారం వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్‌తో కలిసి వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాసంగిలో వరిలో అగ్గి తెగులు, మెడ విరుపు తెగుళ్లను గమనించడం జరిగిందన్నారు. దీని నివారణకు ట్రైసైక్లోజోల్ మాంకోజెబ్ 2.5 గ్రా. లేదా ఐసోప్రోథయోలేన్ 1.5 మి.లీ లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ లీటరు నీటికి చొప్పున కలుపుకొని తెగులు ఉధృతిని, నెలకొన్న వాతావరణ పరిస్థితులను బట్టి 10-15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్, రైతులు ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ పక్వాడాతో ఆరోగ్యవంతమైన జీవితం

మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలన్నదే పోషణ్ పక్వాడ ఉద్దేశమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణ మండపంలో మహిళా శిశు సంక్షేమ శాఖ. ఎరిస్ ఎన్జీవోస్ సంయుక్తంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి హాజరై మెదక్ అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన కావించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలను ఉద్దేశించి సునితా లక్ష్మారెడ్డి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని ప్రభుత్వం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి టీచర్ల ద్వారా గ్రామాలలో చిరుధాన్యాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో గర్భిణీ బాలింతలకు పిల్లలకు అంగన్వాడి టీచర్లు ఆయాలు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రభుత్వం మహిళల కోసం అనేక చట్టాలను తీసుకువచ్చిందని వాటి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అయితే వివిధ రంగాలలో మంచి సేవలు అందించిన మహిళలకు .మహిళా ఉద్యోగులకు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన ఫ్యాషన్ షో కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీఎస్‌సి డబ్ల్యూ సెక్రెటరీ కృష్ణవేణి, ఆర్‌జెడి ఝాన్సీ లక్ష్మీబాయి, డిడబ్ల్యూ ఓ బ్రహ్మజీ, సిడిపిఓ హేమా భార్గవి, ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు, జెడ్పీటీసీ బబ్యా నాయక్, ఎంఈఓ బుచ్చా నాయక్, సూపర్వైజర్ సరళ, ఎన్జీవో సభ్యురాలు సరిత, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గర్భిణులకు పోషక ఆహారం అవసరం



నవతెలంగాణ-పాపన్నపేట

ఆరోగ్యకరమైన జీవనానికి పోషకారం తప్పక అవసరమని ఐసీడీఎస్ పాపన్నపేట సెక్టార్ సూపర్ వైజర్ మంజుల అన్నారు. పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా పాపన్నపేటలో అంగన్వాడి కేంద్రాల వద్ద అంగన్వాడీ టీచర్లు చిరు ధాన్యాలతో పలు రకాల ఆహార పదార్థాలు తయారు చేసి వాటి గురించి గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల తల్లులకు, కిషోర బాలికలకు అవగాహన కల్పించారు..చిరు ధాన్యాలు, పోషక ఆహారం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. చిరు ధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిత్యం వాటిని తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలతో శరీరానికి చాలా పోషకాలు అందుతాయని చెప్పారు. గుడ్లు, పాలు, తదితర పోషకాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. చేతులు శుభ్రం చేసుకోవడం తప్పని సరని, అందరు దానిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు లక్ష్మీ, శ్రీదేవీ, శివరాణి, పుష్పలత, బసమ్మ, రత్నమ్మ, తదితరులున్నారు.

రెండవ సారికి వేలం దక్కించుకున్న అమృత

రూ.19.90 లక్షలకు పెరిగిన తైబజార్ వేలం



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తూప్రాన్ మున్సిపల్‌లో జరిగిన తైబజార్ వేలంను పట్టణానికి చెందిన అమృత రూ.19.90 లక్షలకు దక్కించుకున్నారు. తూప్రాన్ మున్సిపల్ తైబజార్ వేలం పాటను బుధవారం మున్సిపల్ కమీషనర్ మోహన్ నిర్వహించారు. కాగా గత శనివారం తూప్రాన్ మున్సిపల్ తైబజార్ వేలంను నిర్వహించగా గతంలో 27.20 ఉండగా అందులో నుంచి రూ.4 లక్షలను తగ్గించి వేలంపాటను ప్రారంభించారు. అలాగే పట్టణంలో తైబజార్ వసూలు చేయడంపై మున్సిపల్ నుంచి కొన్ని నిబంధనలు పెట్టారు. అయినప్పటికి వేలంలో పాల్గొనడానికి వ్యాపారులు ఆసక్తిని కనబరచలేదు. దాంతో వేలంలో ఇద్దరు మాత్రమే పాల్గొని గతంలో కంటే తక్కువగా రూ.17.50 లక్షలకు పాటను పాడడంతో వేలం పాటను కమీషనర్ వాయిదా వేశారు. అనంతరం బుదవారం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. బుధవారం వేలంపాటను నిర్వహించగా తిరగి ఇద్దరు మాత్రమే వేలంలో పాల్గొని వేలంపాటను పాడారు. వాయిదా అనంతరం రూ.19.90 లక్షలకు అమృత వేలం పాటపాడి దక్కించుకున్నారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ మోహన్ మాట్లాడుతూ మున్సిపల్ నిర్ణయించిన ధరలను మాత్రమే వ్యాపారుల నుంచి వసూలు చేయాలని ఎక్కువగా వసూలు చేసినట్టు ఫిర్యాదులు వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ మేనేజర్ రఘువరణ్, నాయకులు జమాల్‌పూర్ నర్సోజి, పల్లెర్ల రవిందర్‌గుప్త మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

హవేలీ ఘనపూర్ మండలం తొగిట గ్రామంలో జరిగే శ్రీరామనవమి కళ్యాణ ఉత్సాహనికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, సర్పంచ్ మంద శ్రీహరిలు ఆహ్వానించారు. బుధవారం ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఉత్సవానికి హాజరు అవుతానని తెలిపారు.



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శ్రీ తిరుమల గాయత్రి మాత ఆశ్రమంలో 31వ వార్షికోత్సవం సందర్భంగా ఏప్రిల్ 4 నుంచి 6వ తేది వరకు జరిగే వార్షికోత్సవాలకు హాజరుకావాలని బుధవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, రైతు కమిటీ జిల్లా మెంబర్ భాస్కరరావు, ఎంపిటిసి బాల్రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మహేష్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిత



నవతెలంగాణ-పెద్దశంకరంపేట : చదువులో రాణించినపుడే మన భవితను మనం మార్చుకోగలుగుతామని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం, హాల్ టికెట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద విద్యార్థుల చదువుకోసం ప్రభుత్వం అనేక నిధులు కేటాయిస్తూ అన్ని రకాల వసతులు కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్యతరగతి. విద్యార్థులు మేధస్సులో ఎవరికి తక్కువ కాదని, కష్టపడి చదివి తాము చదివిన పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. సర్పంచి సత్యనారాయణ, ఎంపిటిసిలు వీణ సుభాష్ గౌడ్, దామోదర్, స్వప్న రాజేశ్వర, హెచ్ఎంలు సుజాత, విఠల్, రాజేశ్వర్, పీఆర్టీయూ జిల్లా గౌరవాధ్యక్షుడు రామచంద్రాచారి, ఎస్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బొడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద బుధవారం గౌడ కులస్తులకు సంబంధించి కమ్యూనిటీ హాల్ కొరకు మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి రూ.10 లక్షలు మంజూరు చేసినందుకు గౌడ కులస్తులు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్తుల కులదైవమైన ఎల్లమ్మ ఆశీస్సులతో ఎమ్మెల్యే స్థాయి నుంచి మంత్రి స్థాయికి ఎదగాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. గౌడ కులస్తులు బజారు సిద్ద గౌడ్, చిరంజీవి గౌడ్,బజార్ స్వామి గౌడ్,రంజిత్ గౌడ్, కొండగౌడ్, బాలరాజు గౌడ్, రాజేందర్ గౌడ్, బొప్పారం రాజుగౌడ్, శ్రీనివాస్ గౌడ్, బాలా గౌడ్, రామాయంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై.వెంకటేశం, చంద్రకాంత్ గౌడ్, పాల్గొన్నారు.

పదిలో వందశాతం ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-నంగునూరు

పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణతో చదివి ఉజ్వల భవిష్యత్ కార్యాచరణకు పునాది వేసుకోవాలని తెలిపారు. రాజగోపాల్ పేట ఎస్ఐ ఎల్. రాజు గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛా వాతావరణంలో నిర్భయంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి తగిరెడ్డి దేశీ రెడ్డి,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రవీంద్రా రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనీష్ కుమార్, ఉపాధ్యాయులు రామకృష్ణ, చంద్రం రాజగోపాల్ పేట పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రంగారెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ

4



సిద్దిపేట

గురువారం 30 మార్చి 2023

ఏప్రిల్ 11న రెడ్డి జాగృతి బహిరంగ సభ



నవ తెలంగాణ- గజ్వేల్

సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రూ.5 వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని రాష్ట్ర జేఏసీ చైర్మన్ అప్పమ్మ గారి రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్‌లో నిర్వహించిన రెడ్డి జేఏసీ ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టంగారి మాధవరెడ్డి, గజ్వేల్ రెడ్డి జాగృతి చైర్మన్ వేలూరి కృష్ణారెడ్డి లతో కలిసి ఏప్రిల్ 11న సిద్దిపేటలో జరగనున్న రెడ్డి జాగృతి బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద రెడ్డిల సంక్షేమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందనిన్నారు. పదివేల మందితో సిద్దిపేటలో ఏర్పాటు చేస్తున్న రెడ్డి జాగృతి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డి జాగృతి సహ వ్యవస్థాపకులు కొట్ట మధుసుధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దేవుడి నర్సింహారెడ్డి, మహిళా విభాగం ఆధ్యక్షురాలు బత్తుల మమత రెడ్డి, రాధికా రెడ్డి, పుష్పలతా రెడ్డి, నితీశ్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, రమణ రెడ్డి, చిటుకుల నర్సింహారెడ్డి, యెల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును వినియోగించుకోవాలి



నవ తెలంగాణ కొమురవెల్లి

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసి సిద్దప్ప, లెనిన్ నగర్ సర్పంచ్ సనాది సబిత అన్నారు. బుధవారం లెనిన్ నగర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం,ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు దాసరిస్వర్ణ, దాసరి కవిత, వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది రవీందర్, రాకేం రాజు తదితరులు పాల్గొన్నారు

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డుకు చెందిన పలువురు బీజేపీ నాయకులు బుధవారం సిద్దిపేటలో మంత్రి హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు తీరు నచ్చకే 70 మంది యువకులు బీజేపీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ధర్మాజీపేట కౌన్సిలర్‌లు బత్తుల స్వామి, బాలకృష్ణ గౌడ్, కనకయ్య తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో బీజేపీ ధర్మాజీపేట శక్తి కేంద్రం ఇంచార్జ్ పోసరిగల్ల రాజు, రెండు బూతుల అధ్యక్షులు పుల్లూరి ప్రవీణ్, జంగపెల్లి రాజిరెడ్డి,గడ్డం జ్యోతి రాజ్ సహా పలువురున్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో మామిడి, మొక్కజొన్న,మిర్చి ,సపోటా నేలరాలిన పంటలను పందిళ్ల సర్పంచ్ తోడేటి రమేష్, సాయ అధికారులు రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రతి గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. రైతులు నష్టపోయిన పంటల వివరాలను అధికారులకు తెలియజేయాలని కోరారు.

రాములోని కల్యాణానికి ముస్తాబైన ఆలయాలు



నవతెలంగాణ-మర్కుక్

శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండలంలోని వర్ధరాజ్ పూర్, అంగడి కిష్టాపూర్, పాములపర్తి, దామరకుంట కాశిరెడ్డిపల్లి తదితర గ్రామాలలో సీతారాముల కల్యాణానికి ఆలయాలు ముస్తాబైనాయి. ఆలయాలకు రంగు రంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి అలంకరించారు. వర్ధరాజ్‌పూర్ గ్రామంలో గల వీరాంజనేయ ఆలయం బుధవారం మంగళ స్నానాలు చేశారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం



నవతెలంగాణ-తొగుట

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని కాన్గల్ గ్రామానికి చెందిన కుర్మ బాలయ్య కు రూ.25 వేల చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రేమల చంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ దోమల కొమురయ్య,వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి,సర్పంచ్ బొడ్డు నర్సింలు,ఆత్మ కమిటీ డైరెక్టర్ నర్సెట్టి మల్లేశం, వార్డు సభ్యులు బ్రమ్మనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభునిపల్లిలో నర్సరీ పరిశీలిన



నవతెలంగాణ దుబ్బాక రూరల్: పద్మనాభునిపల్లి గ్రామంలోని నర్సరీని బుధవారం ఎంపీడీవో భాస్కర శర్మతో కలిసి ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. నర్సరీలో మొక్కల పెంపకం తీరు చాలా బాగుందన్నారు. నర్సరీ ఇంచార్జ్ కండ్లకొయ్య శేఖర్ ని ప్రజాప్రతినిధులు, ఎంపీడీఓ అభినందించారు. తీరొక్క మొక్కలు ఈ నర్సరీ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. కండ్లకొయ్య పర్శారాములు,జడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ రామవరం మాధవి, పంచాయతీ కార్యదర్శి స్వామి,వార్డ్ మెంబర్ విజయభాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ కనకయ్య తదితరులు ఉన్నారు.

పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు

నవ తెలంగాణ - సిద్దిపేట

సద్దితిన్న రేవు తలవాలని, మీరు కబ్జాలో ఉన్న భూమిపై సర్వహక్కులు కల్పించిన సీఎం కేసీఆర్, పని చేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు కోరారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట అర్బన్ పరిధిలో 121 మంది లబ్దిదారులకు, కొండపాక మండలంలోని విశ్వనాథపల్లి, వెలికట్ట, అంకిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 40 మంది లబ్దిదారులకు 58, 59 జీఓ కింద ధృవీకరణ పట్టా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుపచ్చ, ఆరోగ్య సిద్దిపేట కావాలన్నదే నా కల అన్నారు. ప్రతీ ఇంటి ముందు చెట్లు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఇవాల్టి నుంచి మీ భూమికి సర్వ హక్కులు చేకూరాయని, మీరు హక్కుదారులుగా మారారని, భూమి మీ పేరిట పట్టా చేసి మంజూరు పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జన చైతన్య యాత్ర ముగింపు సభకు తరలిన సిపిఎం నాయకులు

నవతెలంగాణ-కొమురవెల్లి: హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే జన చైతన్య యాత్ర ముగింపు సభకు మండలంలోని సీపీఐ(ఎం) పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. బుధవారం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, సర్పంచుల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. రామ్ సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, ఐనాపూర్ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, సనాది భాస్కర్, నాయకులు నిల బిక్షపతి, పాకనాటి మల్లయ్య, ఆరుట్ల రవి, సుధాకర్, శివకుమార్, నర్సింలు, దుర్గయ్య ఉన్నారు.

నవతెలంగాణ-చేర్యాల: బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మత సామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ(ఎం) చేస్తున్న జన చైతన్య బస్సు యాత్ర ముగింపు సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు జిల్లాలోని పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. బస్సు యాత్ర ముగింపు సభకు మండల కేంద్రం నుంచి వెళ్లే ముందు మల్లారెడ్డి విలేఖరులతో





మాట్లాడుతూ పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు బృందాలుగా ఈ నెల 17 నుంచి జన చైతన్య యాత్ర కొనసాగిందని తెలిపారు. దేశవ్యాప్తంగా బీజేపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను, దేశ వినాశకార ప్రమాదకర మతోన్మాద విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ సాగిన ఈ జన చైతన్య యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. పోరాటాల పురిటిగడ్డ తెలంగాణలో మతోన్మాద రాజకీయాలకు చోటు లేదని, వివిధ పోరాట, లౌకిక పార్టీలు, ప్రజా సంఘాలు సంఘీభావం తెలిపాయన్నారు. ఎన్నికలకు ముందు బీజేపీ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నల్ల ధనాన్ని బయటకు తీసి ప్రతి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని హామీ ఇచ్చి దాని ఊసే లేదని విమర్శించారు. బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలు, మతోన్మాదం, కార్పొరేట్ శక్తులకు లోబడి దుర్మార్గంగా పాలిస్తుందన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తమ పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు, ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండకింది అరుణ్ కుమార్, పట్టణ మాజీ కార్యదర్శి పోలోజు శ్రీహరి, పట్టణ శాఖ కార్యదర్శులు ఇప్పకాయల శోభ, రాళ్లబండి భాస్కర్, రాళ్లబండి చందు, నాయకులు బోయిని మల్లేశం, సూదగాని కనకయ్య తదితరులు పాల్గొన్నారు.







పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

నవ తెలంగాణ కొండపాక

పదో తరగతిలో విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించాలని దుద్దెడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బాకీ ప్రభాకర్ అన్నారు. కీర్తిశేషులు రామచంద్రం జ్ఞాపకార్థం నర సుభాష్ సహకారంతో పదో తరగతి విద్యార్థులకు బుధవారం ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నుల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ మంది 10 జీపీఏ సాధించి పాఠశాలను అగ్రగామిగా నిలవాలని కోరారు. అదేవిధంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి ఫలితాల్లో పాఠశాల స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు దుద్దెడ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున నగదు పురస్కారం అందజేస్తామని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు లక్ష్మీ మేడం గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దుద్దెడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బాకి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పబ్బోజు ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు మహమ్మద్ మోహినొద్దీన్, కోశాధికారి కోణం చంద్రం, సీనియర్ నాయకులు చింతకింది రఘునందన్, పిల్లి యాదయ్య, భారతి, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : పదో తరగతి విద్యార్థులు పరీక్షలో మెరిట్ సాధించి మంచి పేరు తీసుకురావాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, ఇతర సామగ్రిని ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మంచి ఫలితాల కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరిమోద్దీన్, సర్పంచ్ చాడ నవీన శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందం , మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, టీచర్లు, జవీధున్నిసా బేగం, దయానంద్, హాఫిజ్, శ్రీనివాస్, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, విజయలక్ష్మి, బాలుచరన్, శ్రీనివాస్, పద్మ, నరేష్ కుమార్, కవిత, మహేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్: కేఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ కల్వకుంట్ల వంశీధరావు ఆదేశాల మేరకు బుధవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తొర్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, కంపాస్ బాక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కెఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు గడ్డం రాజు, శనిగరం గోపాల్, కొర్తివాడదుర్గాప్రసాద్, మహేష్ చెన్నస్వామి గౌడ్, సంధి రెడ్డి రమణారెడ్డి కొర్తివాడ శ్రీకాంత్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట : కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు చేతుల మీదుగా సిద్దిపేటలోని మోడల్ స్కూల్, హై స్కూల్‌లో బుధవారం పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, జామెంట్రీ బాక్స్, పెన్స్ పంపిణీ చేశారు. పారుపల్లి హైస్కూల్ లో 50, ఇబ్రహీం నగర్ మోడల్ స్కూల్ 97, ఇబ్రహీం నగర్ హై స్కూల్ ల్ 22, ఎన్సాన్ పల్లి రెసిడెన్షియల్ స్కూల్ 77 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొండ రాజ్ కుమార్ , ఎజాస్ పటేల్ , సురేందర్ గౌడ్ , బి శ్రీనివాస్ గౌడ్ , రమేష్ , ఫౌండేషన్ సభ్యులు వెంకట్ , గిరి , మహేందర్ , వెంకటేష్ గౌడ్ , వెంకట్ మాదురి, చిరు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -గజ్వేల్ : గజ్వేల్ మండలం సింగాటం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్స్ ఎస్వి లాడ్జి అధినేత శేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి ఒక మైలు రాయి అని భయం లేకుండా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుని తల్లి తండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో సాదుల్ల,పాఠశాల అధ్యాపక బృందం,విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక: సిద్దిపేటకు చెందిన చకిలం లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం ఆయన తనయుడు చకిలం ప్రసాద్ దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో గల జడ్పిహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. పాఠశాల జూనియర్ అసిస్టెంట్ చీకోటి చంద్రశేఖర్ ప్రోత్సాహంతో 41 మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేసినట్లు హెచ్ఎం ఆస నాగభూషణం తెలిపారు. ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, విష్ణువర్ధన్, సాదత్ అలీ, కేవీకే చారి శ్రీదేవి, నరేందర్, కృష్ణమూర్తి, శ్రీకాంత్, బాలకృష్ణ, రాజేందర్, రేణుక, సిఆర్ పి నవీన్ ఉన్నారు.







సిరిధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

ఎంపీపీ శ్రీదేవి, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం పొందొచ్చని ఎంపీపీ శ్రీదేవి, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్ అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చిన్న గుండవెల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గర్భవతులకు, బాలింతలకు ,కిషోర్ బాలికలు, పోషణ లోపం ఉండకూడదని మహిళలకు అవగాహన కల్పించారు. అందరూ చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రానికి వచ్చి ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఆకుకూరలు, పండ్లు, పాలు బెల్లం నువ్వులు రాగులు సజ్జలు కొర్రలు సాములు అరికలు జొన్నలు తినాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యాదయ్య ,సర్పంచ్ రఘోతం రెడ్డి, సిడిపిఓ రమాదేవి, సూపర్వైజర్ శోభ, అంగన్వాడీ టీచర్స్, వివో లీడర్ వివిధ గ్రామ సర్పంచులు, మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: మండలంలోని వెంకట్రావుపేటలో సర్పంచ్ పాత్కుల లీలదేవి వెంకటేశం ఆధ్వర్యంలో బుధవారం పోషక పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో చంద్రకళ మాట్లాడుతూ పోషకాహారంతోనే గర్భవతులకు, బాలింతలకు, చిన్నపిల్లలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప సర్పం చ్ బండ కాడి గణేష్,ఎంపీటీసీ కంకణాల నర్సిం లు,పంచాయతీ కార్యదర్శి నర్సింగారవు, పోషన్ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ శ్యాంసన్, సూపర్ వేజర్ అంతుల్,హెల్త్ సూపర్వేజర్ శ్యామల,ఏఎన్ ఎం లక్ష్మి,అంగన్వాడీ టీచర్లు జ్యోతి,వీణా,స్వప్న,









అనిత,మాధవి,శ్యామల, భాగ్యలక్ష్మి, వినోద, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - దౌల్తాబాద్: మండల పరిధిలోని బందారం, లింగరాజు పల్లి గువ్వలేగి, గాజులపల్లి ,దొమ్మాట, సూరంపల్లి, దౌల్తాబాద్ గ్రామాలలో పోషణ పక్షోత్సవం నిర్వహించారు . కార్యక్రమంలో గిరిజ, కవిత ప్రతిభ అనురాధ, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ రాయపోల్: చిరుధాన్యాలు ఉపయోగించడం వలన కలిగే లాభాలపై మహిళా సంఘాల సభ్యులకు, గర్భిణులకు, బాలింతలకు, విద్యార్థులకు అవగాహన కల్పించామని ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా అన్నారు. బుధవారం రాయపోల్ మండలం వీరారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో చిరుధాన్యాల ఉపయోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీరారెడ్డిపల్లి అంగన్వాడి టీచర్ గాయత్రి,ఆయా మల్లమ్మ గర్భిణీ, బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ చైర్మన్‌ను బర్తరఫ్ చేయాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 ప్రిలిమ్స్, ఇతర పోటీ పరీక్షలకు సంబంధించిన పేపర్ లీకేజీ నిందితులను వెంటనే శిక్షించాలని, టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని కోరుతూ బుధవారం అక్కన్నపేట ఎమ్మార్వో సంజీవ్ కుమార్‌కు బీఎస్పీ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీఎస్పి మండల అధ్యక్షులు పొడిశెట్టి అరవింద్ మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ ప్రస్తుత కమిటీని రద్దుచేసి, ఈ కేసును సిబిఐకి అప్పజెప్పాలని కోరారు. అంతేకాకుండా గ్రూప్స్ క్వాలిఫై అయిన నిరుద్యోగులకు లక్ష రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని అన్నారు. ఈతప్పుకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి కేసీఆర్ వహించాలని తెలియజేశారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తొందూరు సాయి తేజ, అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శి గుండేటి ప్రభంజన్ పాల్గొన్నారు.

సీఎం, మంత్రి, ఎంపీ చిత్ర పటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి, పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి అన్నారు. బుధ వారం మండలంలోని గుడికందుల గ్రామంలో నిర్మి స్తున్న రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్‌కు రూ.10 లక్షల ప్రొసీడింగ్ రెడ్డి సంఘం సభ్యులకు పిఏసీఎస్ చైర్మ న్ అందజేశారు. అనంతరం సీఎం కేసీఆర్,ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చిత్రపటాలకు రెడ్డి సంఘం ఆధ్వర్యం లో పాలాభిషేకం చేశారు. గోవ ర్ధనగిరి, వరదరాజు పల్లి గ్రామాలకు బీటీ రోడ్డు సాంక్షన్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే దుబ్బాక ఉపఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం గుడికందుల గ్రామం నుండి బుస్సాపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు షరా వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. గుడికందుల గ్రామస్తుల చిరకాల కోరిక బూస్సాపూర్ రోడ్ ను అభివృద్ధి చేయడమే గొప్ప విషయం అని హర్షం వ్యక్తం చేశారు. బుస్సాపూర్ గ్రామం మీదుగా నిర్మిస్తున్న రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ గంగని గళ్ళ మల్లయ్య గ్రామస్తులతో కలిసి పరిశీ లించారు. సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడి రోడ్డు కు అవసరమైన కల్వర్టులను, రోడ్డు ను నాణ్యతగా నిర్మించాలని సూచించారు.

తెలుగుదేశం బలోపేతానికి కృషి చేయాలి



నవతెలంగాణ-చేర్యాల

తెలుగుదేశం పార్టీ బలోపేతం కావడానికి మరింత కృషి చేయాలని తెలుగుదేశం రాష్ట్ర నాయకులు ఒగ్గు రాజు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం 41 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ బీసీలలో అధికారానికి దూరంగా ఉన్న నాయి బ్రాహ్మణులు, రజకులను మొట్టమొదటి గుర్తింపు ఉంటుందని, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వెనుకబడిన తరగతుల వారికి రాజకీయ భవిష్యత్తును అందించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో ప్రజల ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురారం బాల నర్సయ్య, మోహన్, సత్యనారాయణ, ఎక్బాల్,పాము శివలింగం, శ్రీరాములు పాల్గొన్నారు.

ఆరు నెలల్లో నిర్మిస్తారా.. ఎన్నికల స్టంట్‌గా మారుస్తారా !



గజ్వేల్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బండారు రామ్మోహన్ రావు

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణాల్లో బస్టాండ్ల నిర్మాణం స్టంట్ కోసం శంకుస్థాపన చేశారా? లేదా ఆరు నెలల్లో పూర్తి చేస్తారా? అని గజ్వేల్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బండారు రామ్మోహనరావు అన్నారు. బుధవారం ప్రజ్ఞాపూర్‌లో ఆయన తన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బస్టాండ్ల నిర్మాణానికి శంకుస్థాపనపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ మరోపక్క ప్రభుత్వాన్ని తనదైన శైలిలో విమర్శించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల స్టంట్ కోసం బస్టాండ్లకు శంకుస్థాపన చేసి వదిలివేస్తే దాని ఫలితం మరో రకంగా ఉంటుందన్నారు. ఎన్నికల లోపు పూర్తి చేస్తే ప్రభుత్వానికి ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పేరు వస్తుందని తెలిపారు. మంత్రి హరీష్ రావు ప్రత్యేక దృష్టి పెట్టి బస్టాండ్ పూర్తి చేసేందుకు కృషి చేయాలని కోరారు. గజ్వేల్ రైల్వే స్టేషన్ పనులు పూర్తయి ఏడాది నర దాటుతున్న ప్యాసింజర్ రైలు ప్రారంభించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైల్వే స్టేషన్ శిథిలావస్థకు చేరుతుందన్నారు. మనోహరాబాద్ నుండి గజ్వేల్ వరకు 33 కిలోమీటర్ల రైల్వేలైన్ పూర్తయిందని రైలు ఎందుకు ప్రారంభించలేదని ఆయన ప్రశ్నించారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

అకాల వర్షం కారణంగా అక్కన్నపేట మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో తీవ్రమైన పంట నష్టం జరిగిందని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఐలేని మల్లికార్జున్ అన్నారు. బుధవారం ఆయన పలువురు రైతుల పంట పొలాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. వర్షం కారణంగా చేతికి వచ్చిన పంటలు నేలపాలయ్యాయని అన్నారు. వెంటనే వ్యవసాయ అధికారులు స్పందించి పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి, ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మంద జానకిరామ్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, రైతులు సిరాపురం రాజిరెడ్డి, ఈసంపల్లి బాలయ్య, బైరి కనకయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల ప్రధానకార్యదర్శి తండ్రి మృతి



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక మండల ప్రధానకార్యదర్శి నరేష్ తండ్రి మృతి చెందారు. దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మర్కంటి నరేష్ తండ్రి సత్తయ్య అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. దీంతో వారి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావ్ సత్తయ్య పార్థివ దేహానికి పులమాల వేసి నివాళులర్పించారు. నరేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. అంతకుముందు సత్తయ్య మరణానికి గల కారణాలను నరేష్ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట తిమ్మాపూర్ బీజేపీ నాయకులు హస్తం నరహరి, వెన్నెల విజయ్ కుమార్ ఉన్నారు.

స్మశానవాటిక నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ ములుగు

ములుగు మండల పరిధిలోని తునికి బొల్లారం గ్రామంలో స్మశాన వాటిక నిర్మాణానికి ఏఎంసీ చైర్మన్ జాంగిర్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, సర్పంచ్ పావని జగదీశ్వర్ రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి లింగారెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అర్జున్ గౌడ్, వంటిమామిడి సర్పంచ్ హంస మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

5

నవతెలంగాణ



సిద్దిపేట

గురువారం 30 మార్చి 2023

గ్రామ పరిశుభ్రతకు జంతు వ్యర్థాల నిర్వహణ



జిల్లా పంచాయతీ అధికారి దేవికి దేవి

నవతెలంగాణ-సిద్దిపేట రూరల్

గ్రామ పరిశుభ్రతకు జంతు వ్యర్థాల నిర్వహణ ఏర్పాటు ఎంతో ముఖ్యమని జిల్లా పంచాయతీ అధికారి దేవికి దేవి అన్నారు. బుధవారం నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామపంచాయతిని సందర్శించి, జంతు వ్యర్థాల నిర్వహణ పరిశీలించారు. అనంతరం గ్రామంలోని చికెన్ షాపులు మటన్ షాపుల నుంచి వచ్చే జంతు వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా షాపుల యజమానులు జంతు వ్యర్థాల నిర్వహణ కొరకు ఏర్పాటు చేసిన గుంతలో మాత్రమే వేయాలని సూచించారు. దీని వలన గ్రామంలో కుక్కల బెడద లేకుండా నివారించవచ్చు అన్నారు. ఎక్కడపడితే అక్కడ దుర్వాసన రాకుండా పారిశుధ్యం నిర్వహణ శుభ్రంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలకృష్ణ, సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ హరీష్, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, ఎంపీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అరుణ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగంగా చెత్తాచెదారం వేయొద్దు



పట్టణంలో మహిళల ర్యాలీ

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : చెత్త చేదారం బహిరంగంగా మలమూత్ర విసర్జన రోడ్లపై చేయొద్దని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలో ఇంటర్నేషనల్ జీరో వేస్ట్ డేని పురస్కరించుకొని మహిళలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకూడదన్నారు. ఇంటి యొక్క పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత రెడ్డి, కమిషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్లు బోజు రమాదేవి, కోమటి స్వర్ణలత, భాగ్య రెడ్డి, పున్న లావణ్య, చిత్తారి పద్మ, మ్యాదరబోయిన వేణు, మ్యాదరబోయిన శ్రీనివాస్, గోవిందు రవి, దొడ్డి శ్రీనివాస్, గుళ్ళ రాజు, బోల్లి కల్పన, భూక్య సరోజన, జనగామ రత్నమాల, వల్లపు రాజు, మిర్యాల రమేష్, బొజ్జ హరీష్, వాల సుప్రజ, కోఆప్షన్ మెంబర్స్ కాశ బోయిన లలిత, బొల్లం శ్రీలత, అయిలేని శంకర్ రెడ్డి, ఆయుబ్ మహిళలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలంలోని మక్క రాజుపేట గ్రామంలో ఇటీవల మరణించిన వంజరి ప్రవీణ్ కుమార్ బుధవారం కుటుంబ సభ్యులను దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు పరామర్శించారు. అలాగే ఇబ్రహీంపూర్ గ్రామంలో ప్రవీణ్, స్వామి బావిలో పడి మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. అలాగే మంగళవారం విద్యుత్ ఘాతంతో పూరి గడిసె పూర్తిగా దగ్ధమై సుమారు రెండు లక్షల రూపాయల వరకు నష్టపోయి రోడ్డును పడ్డ కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసి, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతల భూపాల్, వైస్ ఎంపీపీ మున్నూరు రామచంద్రం, హరి శంకర్, బాలచంద్రం, కర్ణం పాండు, నాయకులు రమేష్, వెంకటేష్, రఘువీర్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-పెద్దశంకరంపేట



గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామి పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ రఫీఖున్నీసా సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ డిమాండ్ మేరకు అన్ని చోట్ల పనులు కల్పించాలని సూచించారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, షేడ్నెట్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంపీఓ విఠల్‌రెడ్డి, ఏపీఓ సుధాకర్, క్షేత్ర సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆస్కార్ పురస్కార గ్రహీత చంద్రబోస్‌కు సన్మానం

నవతెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ భాష సంస్కృతి సంప్రదాయాలను కలగలిపి 'నాటు నాటు"పాటగా విశ్వ వేదిక మీద సగర్వంగా నిలబెట్టి అత్యున్నత ఆస్కార్ పురస్కారాన్ని సాధించిన పాటల రచయిత చంద్రబోస్‌ను తెలంగాణ రచయితల వేదిక ఘనంగా సన్మానించింది. మంగళవారం రాత్రి హైదరాబాదు రవీంద్ర భారతి మెయిన్ హాలులో తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రి శ్రీనివాసగౌడ్, నటుడు, దర్శకులు నారాయణమూర్తి అతిథులుగా హాజరైనారు. తెరవే పక్షాన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండిమల్లారెడ్డి, ఉపాధ్యక్షులు అశోకరాజు, వంగర నరసింహారెడ్డి, ఉప్పల పద్మ పాల్గొని చంద్రబోస్‌ను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.

హుస్నాబాద్‌లో టీడీపీ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ బత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. పేద ప్రజల పక్షాన తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ ఉంటుందన్నారు. అనంతరం హైదరాబాద్ లో జరిగే ఆవిర్భావ సభకు హుస్నాబాద్ నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి తిరుపతి, బత్తుల శంకర్, బొల్లి హనుమంతు, సోరుపక రాజు, మహ్మద్ నసుర్, కుమార్, మహమ్మద్ షారుఖ్, శంకర్, హసన్ తదితరులు పాల్గొన్నారు.

దృష్టిలోప నివరణే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దృష్టి లోప నివారణే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీటీసీ రామవరం మాధవి చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి, పద్మనాభునిపల్లి సర్పంచ్ కండ్లకొయ్య పర్శారాములు అన్నారు. బుధవారం దుబ్బాక మండల కేంద్రంలోని పద్మనాభునిపల్లి గ్రామంలో సర్పంచ్ పర్శారాములు పాలకవర్గం జెడ్పీటీసీ, ఎంపీడీవోలతో కలిసి ఎంపీటీసీ రామవరం మాధవి చంద్రశేఖర్ రెడ్డి కంటివెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండో విడత కంటివెలుగు కేంద్రం పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. 18 సం.లు పై బడినవారంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దృష్టిలోప నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ విజయభాస్కర్, కంటివెలుగు మెడికల్ ఆఫీసర్ శ్రీజ, ఆప్టో మెట్రిస్ట్ యూసుఫ్, అరుంధతి, సూపర్వైజర్ రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్ లావణ్య, ఎఎన్ఎమ్ పుష్పాలత, లక్ష్మీ, ఆశ వర్కర్లు సుబద్ర, విజయ, అనిత తదితరులు ఉన్నారు.

గ్రూప్-1(ప్రిలిమ్స్) ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ- సిద్దిపేట

జిల్లాకు చెందిన డిగ్రీ పూర్తయిన నిరుద్యోగ యువతీ, యువకులకు బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1 (ప్రిలిమ్స్) ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని బి.సి. స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా. పి. కృష్ణ దయాసాగర్ తెలిపారు. దరఖాస్తుదారులు పూర్తి వివరాలు, సర్టిఫికెట్ల జిరాక్సు ప్రతులు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో బిసి స్టడీ సర్కిల్ సిద్దిపేట కార్యాలయంలో ఏప్రిల్ 03వ తేదీలోగా నేరుగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అభ్యర్థి కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షలకు మించకూడదన్నారు. ఇంతకుముందు ఏదైనా ప్రభుత్వ స్టడీ సర్కిల్లో కోచింగ్ పొందినట్లయితే ఈ శిక్షణకు అనర్హులని, శిక్షణ కాలంలో అభ్యర్థులకు రూ 5 వేలు, మధ్యాహ్న భోజన వసతి కల్పించబడుతుందన్నారు. పూర్తి వివరాలకు 08457-224941, 9966673095 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

అభివృద్ధిలో రాష్ట్రం అగ్రస్థానం



మాజీ ఎమ్మెల్సీ బోడకుట్ల వెంకటేశర్లు

నవతెలంగాణ-మర్కుక్

దేశంలో తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ నేతృత్వంలో అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉందని, జీడిపిలో మొదటి స్థానంలో ఉందని బీఆర్ఎస్ జిల్లా ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ బోడకుట్ల వెంకటేశర్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రవల్లి పంక్షన్ హల్‌లో బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ మండల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పల్లెకు, ప్రతి గడపకు చేరాయన్నారు. జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాలు ఉండగా, మొదటి సమావేశం గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలంలో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, వివిధ కార్పోరేషన్ మాజీ చైర్మన్లు ఎలక్షన్ రెడ్డి, భూంరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, వంటి మామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, ములుగు పీఎసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి, ఎంపిటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు దేవి రవీందర్ రెడ్డి, ములుగు రంగారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్లు కమ్మరి బాలరాజు, కె.నరేష్, మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య,నాచారం ఆలయ మాజీ చైర్మన్ కోట్యాల యాదగిరి ముదిరాజ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు అప్పాల ప్రవీణ్, ఎంపీటీసిల ఫోరం మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్,రైతు బంధు సమితి మండలాధ్యక్షులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహేర నరేష్, ఎర్రవల్లి సర్పంచ్ బాగ్యబిక్షపతి,ఎంపీటీసి ధనలక్ష్మి కృష్ణ, వివిధ మండలాల అధ్యక్షులు బెండ మధు,నూనె కుమార్ యాదవ్, మర్కుక్ బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిట్ల సత్యనారాయణ,వివిధ కమిటిల డైరెక్టర్లు బబ్బూరి రాందాస్ గౌడ్, యావగారి సంతోష్ రెడ్డి, కటకం ప్రవీణ్ చారి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసిలు, వివిధ గ్రామాల బీఆర్ఎస్ అధ్యక్షులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులున్నారు.

పట్టణాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల అన్నారు. స్వచ్ఛ ఉత్సవం 2023 కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ మార్షల్ మార్చ్ కార్యక్రమాన్ని సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్‌తో కలిసి ర్యాలీని ఆమె ప్రారంభించారు. 43 వార్డుల నుంచి సుమారు వెయ్యి మంది ప్రజలు ర్యాలీలో పాల్గొన్నారు. పురపాలక సంఘ కార్యాలయం నుంచి గాంధీరోడ్, సుభాష్ రోడ్, బురుజు, ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్ అండ్ బి అతిథి గృహ రోడ్డు గుండా పురపాలక సంఘం వరకు సాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణాన్ని మంత్రి హరీశ్ రావు కృషితో గొప్పగా అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని, పట్టణ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలందరూ చెత్తను మూడు రకాలుగా (తడి, పొడి, హానికరమైన) వేరు చేసి కేవలం మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు. ఆరుబయట చెత్తను వేస్తున్నారని, అటువంటి వారిని పట్టణంలో ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాల ద్వారా గుర్తించడం జరుగుతుందని, వారిపై చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు గోపులపురం దీప్తి-నాగరాజు, నాయకం లక్ష్మణ్, గుండ్ల యోగేందర్, సాయన్నగారి సుందర్, అబ్దుల్ రీయాజ్, మున్సిపల్ అధికారులు మల్లికార్జున్, శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అర్పిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ త్యాగం అనిర్వచనీయమైనది

ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్

నవతెలంగాణ-సిద్దిపేట



భగత్ సింగ్ త్యాగం అనిర్వచనీయమైనదని సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్, ఉస్మానియా యూనివర్సిటీ అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ అన్నారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కాన్ఫరెన్స్ హాల్‌లో భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన షహీద్ భగత్ సింగ్ క్రికెట్ ట్రోఫీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లు విలువైన తమ ప్రాణాలను త్యాగం చేశారని కొనియాడారు. దోపిడీ, పీడన, అసమానతలు లేని సమాజాన్ని కోరుకొని చివరి వరకు పోరాడి స్వాతంత్ర కాంక్ష రేపారన్నారు. విద్యార్థులు అధ్యయనంతో పాటు సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై కూడా గలమెత్తాలని తెలిపారు. ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథం కలిగి నిర్దిష్టమైన లక్ష్యాన్ని పెట్టుకొని ఆ దిశగా అడుగులు వేయాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, పీ.డీ.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ మాట్లాడుతూ భగత్‌సింగ్ స్ఫూర్తితో దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న నిరుద్యోగంపై పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.హుస్సేన్, కామర్స్ విభాగ అధిపతి గోపాల సుదర్శనం, పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి విద్యానాథ్, గర్ల్స్ కన్వీనర్ వైష్ణవి, జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్, సహాయ కార్యదర్శి ప్రదీప్, పట్టణ అధ్యక్షుడు ప్రణయ్, కార్యదర్శి హిమవంత్, కళాశాల అధ్యక్షుడు గ్యార గణేష్, నాయకులు వెంకటేష్, సాగర్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు

ఎంపీడీఓ దమ్మని రాము

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలో నిర్వహించనున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల జాతరకు హజరయ్యే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్టు ఎంపీడీఓ దమ్మని రాము తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో జాతర నిర్వహణ ఏర్పాట్లపై ఎంపీడీఓ రాము, ఆలయ కమిటీ సభ్యులు అయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్య, విద్యుత్, మిషన్ భగీరథ, పోలిస్, అగ్నిమాపక, అబ్కారీ, ఆర్టీసీ, దేవాదాయ, గ్రామ పంచాయతీ సిబ్బంది జాతరలో అందుబాటులో ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఏర్పడకుండా త్వరితగతిన తగు చర్యలు చేపట్టేల అప్రమత్తంగా వ్యవహరించాలని ఎంపీడీఓ రాము సూచించారు. జెడ్పీటీసీ కనగండ్ల కవిత, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ఆలయ చైర్మన్ బండి రాములు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది, గ్రామస్తులు హజరయ్యారు.

మౌలిక వసతుల కల్పనకు రూ.7.20 లక్షలు

లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల జాతరకు హజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా కనీస మౌలిక వసతుల కల్పించడానికి జిల్లా పరిషత్ నుంచి రూ.7.20 లక్షల నిధులు మంజూరీ చేయాలని విజ్ఞప్తి చేసినట్టు జెడ్పీటీసీ కనగండ్ల కవిత తెలిపారు.

సమయపాలన పాటించని వైద్య సిబ్బంది



దాక్టర్ కోసం ఎదురుచూస్తున్న పేషెంట్లు



నవతెలంగాణ-మద్దూరు

ఒకపక్క రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేస్తుంటే మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సిబ్బంది విధులకు హాజరవడంలో నిర్లక్ష్యం వహిస్తూ సమయపాలన పాటించడం లేదు. దీంతో ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9 గంటలకు విధులకు హాజరు కావలసిన డాక్టర్, వైద్య సిబ్బంది 10 దాటినా హాజరు కాలేదు. దీంతో ఆసుపత్రికి ఉదయం 9 గంటలకు వచ్చిన ఇద్దరు వృద్ధ పేషెంట్లు గంటలు తరబడి వేచి చూసినా ఆసుపత్రిలో ఉన్న స్టాఫ్ నర్స్ వారిని ఏ మాత్రం పట్టించుకోలేదు. దీంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గంటల తరబడి ఆసుపత్రి ముందు ఉన్న తమను ఏ ఒక్కరు పట్టించుకోలేదని వారు వాపోయారు. డాక్టరు విధులకు సమయానికి హాజరు కాకపోవడం విడ్డూరంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. విధులకు హాజరు కాని డాక్టర్ వైద్య సిబ్బందిపై ప్రభుత్వం శాఖపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై డాక్టర్ రజిత వివరణ కోరగా ఆసుపత్రికి వచ్చే దారిలో బచ్చన్నపేటలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున ఆలస్యం అయిందని ఆమె తెలిపారు.

విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ



నవతెలంగాణ-మిరుదొడ్డి

విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని డీసీసీబీ జిల్లా డైరెక్టర్ వెంకటయ్య అన్నారు. బుధవారం అక్బరుపేట-భూంపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూంపల్లి గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఆయన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఏప్రిల్ 3వ తేదీ నుంచి జరగనున్న పరీక్షలలో ఉత్తమ ఫలి తాలు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాలని బక్కి వెంకటయ్య కోరారు. విద్యార్థులకు ఎటువంటి అవసరం ఏర్పడిన తాను ముందుంటానన్నారు. మంచి ఫలి తాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. వెంకటయ్యతో పాటు స్కూల్ చైర్మన్ నర్సింలు ప్రధానోపాధ్యాలు జగదీశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్ : దాతలు ముందుకు వచ్చి పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు అందించాలని గ్రామస్తులు యేర్ల రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం సింగాటం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సింగాటంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు, కంపాక్స్ బాక్స్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకుని తల్లితండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. ఇష్టంతో పరీక్షలు రాయాలని కష్టంతో కాదని నిదానంగా ప్రశ్నలకు సమాధానాలు రాయాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు జీవితంలో ఒక గొప్ప మలుపు అన్నారు. ఈ కార్యక్రమంలో షాదుల్, ఉపాధ్యాయులు, హనుమాన్ స్వాములు, విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యవంతులు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

బాలింత మహిళలు, గర్భిణీలు, పిల్లలు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని తిమ్మాపూర్ ఎంపీటీసీ రామవరం మాధవి చంద్రశేఖర్ రెడ్డి, దుబ్బాక జడ్పీటీసీ కడతాల రవీందర్, గ్రామ సర్పంచ్ కండ్లకొయ్య పర్శారాములు అన్నారు. బుధవారం దుబ్బాక మండలంలోని పద్మనాభునిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో చిరుధాన్యాలపై గర్భిణీ, బాలింత మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ సూపర్వైజర్ రాజేశ్వరి, ఎంపీడీఓ భాస్కర శర్మ, పలువురి ప్రజా ప్రతినిధులతో కలిసి చిరుధాన్యలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణి, బాలింత మహిళలకు సమతుల్య పౌష్టికాహారం అవసరమన్నారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో పాలు, గుడ్డు, మాంసాకృతులు, చిరుదాన్యాలు, ఆకుకూరలు, పప్పు వంటి సమతుల్య పౌష్టికాహారం అందిస్తుందన్నారు. ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు, బాలింతలు కూడా ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారాన్ని అందిస్తూ జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాలను గర్భిణీ, బాలింత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ విజయ భాస్కర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పంచాయతీ కార్యదర్శి స్వామి, అంగన్వాడీ టీచర్ లావణ్య, ఆయా కవిత, ఎఎన్ఎం పుష్పాలత, ఆశ సుభద్ర తదితరులు ఉన్నారు.

మండలంలో రోడ్డు ప్రమాదం


నవతెలంగాణ-మిరుదొడ్డి



మిరుదొడ్డి మండలంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల చౌరస్తా వద్ద ద్విచక్ర వాహనం, ఆటో ఢీకొని వాహనదారుడు మృతి చెందాడు. మిరుదొడ్డి గ్రామానికి చెందిన వెంకటేశం అల్వాల వైపు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు వెంకటేశంను కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే మిరుదొడ్డి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వెంకటేశం మృతితో మురుదొడ్డి గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.

రాహుల్‌కు మద్దతుగా నిరసన దీక్ష

నవతెలంగాణ-సిద్దిపేట



రాహుల్ గాంధీకి మద్దతుగా ఓబిసి సెల్, ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన దీక్ష చేశారు. జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ, జిల్లా మాజి ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మల యాదగిరి నిరసన దీక్షలో మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీని పార్లమెంటులో ఆరు సంవత్సరాల పాటు అనర్హత వేటు వేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. రాహుల్ గాంధీకి యావత్ భారతదేశం అండగా ఉంటుందన్నారు. జైలుకు, శిక్షలకు నెహ్రూ కుటుంబం భయపడదని, ఇలాంటి తాటాకు చప్పుళ్లకు రాహుల్ గాంధీ బెదరరన్నారు. ఆదాని, అంబానీలకు దేశ ఆస్తులు నరేంద్ర మోడీ దోచిపెడుతూన్నారన్నారు. త్వరలోనే కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం కూలిపోవడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. నిరసన చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి గంప మహేందర్, పట్టణ అధ్యక్షుడు అత్తు, నాయకులు చంద్రం, మార్క సతీష్, దాస అంజన్న, చిరంజీవి, బిక్షపతి, షహబుద్దీన్ పాలగొన్నారు.

గర్భిణీ స్త్రీలు చిరుధాన్యాలు తీసుకోవాలి




నవతెలంగాణ-మద్దూరు

గర్భిణీ స్త్రీలు చిరుధాన్యాలు తీసుకోవాలని మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా దూల్మిట్ట మండల కేంద్రంలోని రైతు వేదికలో సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషన్ అభియాన్ పోషణ పక్షం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారంతో పాటు చిరుధాన్యాలు కూడా అధికంగా తీసుకోవాలని, అప్పుడే పుట్టబోయే బిడ్డ బలంగా ఉంటారని ఆయన అన్నారు అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం అందిస్తున్న వసతులను గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శారద, సూపర్వైజర్ పుష్పలత, అంగన్వాడీ టీచర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి ఎన్నికల వేడి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో ఉన్న అయ్యప్ప ఆలయంకు నూతన పాలకవర్గం ఎన్నుకునేందుకు సభ్యుల కొలహాలం చూస్తుంటే రాజకీయ వాతావరణాన్ని తలపిస్తుంది. అయ్యప్ప ఆలయలో సభ్యత్వం కలిగిన వారు అధికంగా ఉండడంతో ఓటింగు పద్ధతికి దారి తీసింది. గత వారం రోజులుగా నామినేషన్లు స్వీకరిస్తున్నారు. ఏప్రిల్ 8న అయ్యప్ప ఆలయ పాలకవర్గం ఎన్నికలు నిర్వహిస్తారు. ఇందుకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. మొత్తం ఆలయంలో 250 మందికి పైగా సభ్యులు ఉండడం, సభ్యుల మధ్య సఖ్యత లేకపోవడంతో అధ్యక్ష పదవికి నామినేట్ చేయాలని చాలామంది సభ్యుల నుంచి డిమాండ్ వచ్చింది. అలాకాకుండా ఓటింగ్ పద్ధతిలోనే కార్యవర్గాన్ని ఎన్నుకుందామని సభ్యులు తీర్మానం చేశారు. దీంతో సభ్యులు నామినేషన్లు వేయడం ప్రారంభించారు. పదివేల రూపాయల డిపాజిట్‌తో నామినేషన్లు వేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ ఎన్నికల్లో పోటీలో నిలబడేందుకు పోటీపడుతున్నారు. గుడికి ఆదాయం భారీగా ఉండటంతో అధ్యక్ష పదవికి, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు పోటీ ఎక్కువగా ఉంది. రాజకీయ ఎన్నికలను తలపిస్తున్నదని చెప్పాలి.


బీఆర్ఎస్ నూతన భూత్ కమిటీలు

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని 27 గ్రామాల్లో నూతన భూత్ కమిటీ సభ్యులను ఎన్నిక చేసినట్లు మండల బీఆర్ ఎస్ అధ్యక్షుడు వేలూరు వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా అందరూ కృషి చేయాలని సూచించారు. ఎంపీపీ లతా రమేష్ గౌడ్, జెడ్పీటీసీ బాలు యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ ఇరి రామ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కడపల బాల్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, వర్గల్ మండల పార్టీ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ లింగ నాగరాజు, మాజీ మండల అధ్యక్షుడు దేవగనిక నాగ రాజు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, యూత్ అధ్యక్షులు యూత్ ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్లు పిఎసిఎస్ డైరెక్టర్లు, మండల యువ నాయకులు పాల్గొన్నారు.

మేథో దివ్యాంగులకు ఉచిత కిట్ పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక ప్రభుత్వ పాఠశాలలో కల భవిత సెంటర్‌లో మేథో దివ్యాంగులకు ఉచిత కిట్ ఎన్ ఐ ఈ పి ఐ డి ద్వారా జిల్లాలోని 37 మంది విద్యార్థులకు సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వ ఏడిఐపి స్కీం ద్వారా పంపిణీ చేసినట్లు జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సుమారు పదివేల విలువ గల కిట్లను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ రామస్వామి, సమగ్రశిక్ష ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ రంగనాథ్, జాతీయ మేథో దివ్యాంగ వ్యక్తుల సాధికార సంస్థ సికింద్రాబాద్ ప్రతినిధి హృషీకేశ్, లక్ష్మణ్, సురేష్, సి హెచ్.సురేష్, ఏ. విష్ణుప్రసాద్, పి.యాదగిరి, కరుణాకర్ హరిత, సుమలత, మంగమ్మ, లక్ష్మిలు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని డిటిఎన్ ప్రభుత్వ పాఠశాలలో కూటిగల్ సర్పంచ్ దోమ బాలమణి బాలకృష్ణ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్‌ను ఉచితంగా అందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో పాల్గొనే విద్యార్థులు పదికి పది శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె కోరారు. అంతకుముందు పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడుకోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఉపాధ్యాయులు వార్డు సభ్యులు రాజవ్వ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

గాయిత్రి బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రమాదబీమా అందజేత



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని కుందనవానిపల్లి గ్రామానికి చెందిన మాలోతు దేవేందర్ ఇటీవల మృతి చెందగా అతని భార్య మాలోతు కవితకు హుస్నాబాద్ గాయిత్రి బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం గాయిత్రి బ్యాంక్ మెనేజర్ ఎన్.రామకృష్ణ, గ్రామ సర్పంచ్ అన్నాడి దినేష్‌రెడ్డి చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం రూ.600లతో ఖాతాను ప్రారంభించినట్లయితే ఒక లక్ష రూపాయల ప్రమాదబీమాతో పాటు అవసరరీత్యా లోన్ సౌకర్యం కూడ పొందవచ్చన్నారు. వ్యవసాయ రుణాలు ఎకరానికి రూ.1.50 లక్షలతో పాటు అతి తక్కువ వడ్డీ, గోల్డ్ లోన్ పొందవచ్చునన్నారు. అలాగే అన్ని రకాల బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని వీటిని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాలోతు నరసింహులు, బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బత్తిని సంపత్, ఫీల్డ్ అసిస్టెంట్ కుందెన రాధిక, పాలకేంద్రం అధ్యక్షులు జీ.ఆంజనేయులు, బత్తుల భాస్కర్, బ్యాంక్ సిబ్బంది జీవన్, కిషన్, అజయ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-గజ్వేల్



ప్రజా సంక్షేమాన్ని తెలంగాణ ప్రభుత్వం విస్మరిస్తుందని బీజేపీ నాయకులు ఎల్లూర్ రామ్ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో, బూత్ కమిటీ ఆధ్వర్యంలో శక్తి కేంద్రం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతంలో మున్సిపాలిటీల్లో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని గాలికి వదిలేశారని ఆయన విమర్శించారు. 2023లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముట్రాజ్ పల్లిలో 197, 198, 199 కేంద్రాల్లో సమావేశం నిర్వహించినట్లు ఆయన చెప్పారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మరికంటి ఎగొండ, ఉప్పల మధు సూదన్, బండారు మహేష్, పెండ్యాల శ్రీనివాస్, మర్కంటి రాములు, గడ్డమీద ప్రశాంత్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

9వ వార్డులో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణ పరిధిలోగల తొమ్మిదో వార్డులో కౌన్సిలర్ నల్ల శివలక్ష్మి సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్‌లు బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాటాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ సెంటర్‌లలో ఉచితంగా పరీక్షలు చేయడమే కాకుండా.. అవసరమైన వారిక మం దులు, కండ్లద్దాలను ఉచితంగా అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, ఆకుల సుదర్శన్‌రెడ్డి, డాక్టర్ టి.అంజన్న, రమేష్ ఆర్థోపెడిక్ అసిస్టెంట్, జ్యోతి



డీఈవో, ప్రత్యూష ఏఎన్ఎం, దివానా ఏఎన్ఎం, నాగరాణి ఆశా వర్కర్, కే.ప్రవీణ్ కుమార్, ఆర్‌పి అరుణ, బి.ప్రశాంత్, నాగేశ్వరరావు పలువురు పాల్గొన్నారు.

పీఎంఆర్ యువసేన మైనార్టీ అధ్యక్షుడిగా సికిందర్



నవతెలంగాణ-సదాశివపేట

పీఎమ్ఆర్ యువసేన మైనార్టీ అధ్యక్షుడిగా మహమ్మద్ సికిందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సదాశివపేట పట్టణ పీఎంఆర్ ఆధ్వర్యంలో బుధవారం సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎన్నిక జరిపారు. అనంతరం ఎన్నిక నియామ పత్రాన్ని పీఎంఆర్ అధినేత పులిమామిడి రాజు సికిందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటల్లాడుతూ.. పిఎమ్ఆర్ యువసేన బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో పదవి కట్టబట్టిన అధినేత రాజన్నకు, సంఘం సభ్యులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సాతాని శ్రీశైలం, సికిందర్, ఖలీల్ పటేల్, జబ్బర్, సాబీర్, తన్వీర్ ఆసిఫ్, ఖలీల్, నవాజ్, యాదుల్లా, సద్దాం హుస్సేన్, ఎండి జామ్రాన్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

బాలింతలకు పోషకాహారాన్ని అందజేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్

బాలింతలకు పోషక ఆహారాన్ని అందజేసేందుకు 'పోషక అభ్యాన్' కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతున్నదనిసర్పంచ్ ఎం.పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో పోషక అభియాన్ కార్యక్రమం నిర్వహించి.. సామూహిక శ్రీమంతాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ సునీత భాయితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ పాండు రంగారెడ్డి మాట్లాడుతూ.. చిరుధాన్యాల్లో పోషక విలువలు ఉన్నాయని.. గర్భిణులు ఆహారాన్ని తీసుకుంటే పిల్లలు శక్తివంతంగా పుడతారన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు చేపడుతున్న కార్యక్రమాలు పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు.అంగన్వాడీ



టీచర్లు షబానా, మహాదేవి, కవిత, సూపర్వైజర్లు హేమలత తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం



నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటాపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహం కనబరిచారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో చదుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించి.. పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎంసి చైర్మెన్, వార్డ్ మెంబర్లను శాలువాతో సన్మానించారు. పాఠశాల హెచ్ఎం సచ్చిదానంద రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ బస్వరాజ్, వార్డ్ మెంబర్ బసవరాజ్, శ్రీశైలం, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి,భాస్కర్ , సైదా నాయక్, జ్యోతి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

శ్రీరామనవమికి ముస్తాబవుతున్న దేవాలయాలు



నవతెలంగాణ-సిద్ది పేట



శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం కోసం పట్టణంలోని పలు హనుమాన్ దేవాలయాలు, సాయిబాబా దేవాలయం ముస్తాబయ్యాయి. పట్టణంలోని అనేక దేవాలయాలలో వచ్చే భక్తుల కోసం, వేసవి కాలం దృష్ట్యా చలువ పందిళ్లను వేశారు. సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరపడానికి ఆలయాల బయట ప్రత్యేకంగా మంటపాలను ఏర్పాటు చేసి, అలంకరించారు. వచ్చే భక్తులకు అన్నదానం, మంచినీళ్ల అందివ్వడానికి దేవాలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

విద్యార్థులు తల్లిదండ్రులకు చేదోడుగా ఉండాలి

ఎమ్మెల్సీ కూర రఘోతం రెడ్డి



నవ తెలంగాణ-కొండపాక

విద్యార్థులు సమాజాన్ని అర్థం చేసుకొని తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాలని ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి అన్నారు. బుధవారం రోజున సిరసనగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాసిన "సిరిసినగండ్ల సిరిమల్లెలు" పుస్తకావిష్కరణ మహెూత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యార్థులు సమాజాన్ని బాగా అర్థం చేసుకొని తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండి వారి కలల్ని సాకారం చేయాలని కోరారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. డీఈఓ ఎల్లంకి శ్రీనివాసరెడ్డి , ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ నంద్యాల శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి ఉపసర్పంచ్ ఎర్రోళ రమేష్, ఎస్ఎంసి చైర్మన్ ఎల్తూరు కనకయ్య, పుస్తక సంపాదకులు పిన్నింటి మహేంద్ర రెడ్డి, ఇప్ప ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

సింగాటంలో ఫైలేరియా సర్వే



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం సింగారం గ్రామంలో మంగళవారం రాత్రి 8 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు ఫైలేరియా సర్వే నిర్వహించినట్లు ఫైలేరియా అధికారి కొండయ్య తెలిపారు. గ్రామంలో బోదకాలను గుర్తించేందుకు రక్త నమూనాలను సేకరిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి ఇంటికి వెళ్లి సుమారు 311 మంది నుంచి రక్త నమూనాలను సేకరించినట్లు ఆయన చెప్పారు. ఈ రక్త నమూనాలను సిద్దిపేట పంపించి టెస్ట్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజ మల్లయ్య, మనోజ్, సునీత, వజ్రమ్మ, సంధ్య, సుధీర్, శ్రీనివాస్, వాసుదేవ్, నాగరాజు, అంగన్వాడి కార్యకర్తలు పద్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

ఎంపీపీ సాయిలు, డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య

నవతెలంగాణ-మిరుదొడ్డి

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు, ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎంపీపీ సాయిలు, డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య అన్నారు. గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. అక్బర్ పేట భూంపల్లి మండలం బేగంపేట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీపీ సాయిలు, డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య శంకుస్థాపన చేశారు. సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలతో పాటు, గ్రామపంచాయతీ భవనానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు కంటి వెలుగులో పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. కంటి సమస్యలు ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అద్దాలతో పాటు మందులను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో మూడు రోజులపాటు జరిగే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం



చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, సర్పంచ్ అనసూయ ప్రతాప్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సుకురీ లింగం, వార్డు సభ్యులు పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ

తిర్మలాపూర్‌లో ఉచిత పశువైద్య శిబిరం



నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల తిరుమలాపూర్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్ ఇప్ప దయాకర జిల్లా కోప్షం నెంబర్ సయ్యద్ రహీముద్దీన్ పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేమ శీను గ్రామ సర్పంచ్ భాగ్య ఎల్లం ఎంపిటిసి దేవేందర్ మార్కెట్ డైరెక్టర్ సత్యనారాయణ లక్ష్మణ్ ఆరేపల్లి మల్లేశం బాల్రెడ్డి గుమ్మడి లింగం తుడుం లక్ష్మి సూరంపల్లి వెంకటరెడ్డి నాగరాజు నాగరాజు గౌడ్ సంతోష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించాలని ఎంపీడీవో కార్యాలయంలో వినతి

నవతెలంగాణ-నంగునూరు

వ్యవసాయ బావుల వద్దకు వెళ్ళేందుకు రోడ్డు నిర్మించాలని కోరుతూ నంగునూరుకు చెందిన రైతులు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. నంగునూరు మంత్రి పర్యటనలో ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. వీలు లేకుండా పోవడంతో కార్యాలయంలో అందజేశారు. పది సంవత్సరాల క్రితం పోసిన మట్టి రోడ్లు వర్షాల వలన నడిచే వీలు లేకుండా పోయిందని సూచించారు.గతంలో పోసిన మట్టి రోడ్డు పూర్తిగా ఆనవాళ్లు లేకుండా పోయిందన్నారు. ఆయిల్ ఫామ్ తోట వేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.కానుగు వాగు వర్షాల వల్ల కొట్టుకు పోగా ఈ మధ్యనే మరమ్మత్తు చేశారని తెలిపారు. అదే విధంగా ఊరు నుండి వాగు వరకు వాగు నుండి పెద్ద వాగు వరకు రోడ్డు నిర్మించాలని వినతిపత్రంలో కోరారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పదించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాగుల రాజిరెడ్డి, మల్లారెడ్డి, భూపతి రెడ్డి, రాములు, కనకయ్య, ఎల్లదాసు,లింగయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

31న అంబేద్కర్ విగ్రహావిష్కరణకు గద్దర్ రాక



నవ తెలంగాణ రాయపోల్

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా ప్రజా యుద్ధనౌక గద్దర్ వస్తున్నారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీపీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పిలుపునిచ్చారు. బుధవారం రాయపొల్ మండలం బేగంపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలంలోని బేగంపేట గ్రామంలో ఈనెల మార్చి 31 శుక్రవారం రోజున బేగంపేట అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్ .అంబేద్కర్ విగ్రహవిష్కరణ కార్యక్రమం ఉందన్నారు. విగ్రహావిష్కరోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రజాయుద్ధ నౌక గద్దర్ తోపాటు మేధావులు, ప్రజా సంఘాల నాయకులు వస్తున్నారని తెలిపారు.చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న అంబేద్కర్ వారసులు, దళిత బహుజన నాయకులు, ప్రజా సంఘాలు ప్రతినిధులు విద్యార్థి నాయకులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బేగంపేట అంబేద్కర్ యుత్ అధ్యక్షులు ప్రకాష్, యూత్ సభ్యులు స్వామి, ప్రశాంత్, భూపాల్, బాలకృష్ణ,సందీప్,సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై అక్రమ కేసులు సరి కాదు

నవతెలంగాణ-తొగుట

రాహుల్ గాంధీపై నరేంద్ర మోదీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం అప్రజా స్వామికమని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీని వాస్ రెడ్డి అన్నారు. బుధవారం రాహు ల్ గాంధీ పై బిజెపి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టినందుకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో దుబ్బాక నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నల్ల కండువాలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కేంద్రం లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత దేశంలో వివిధ రాజకీయ నాయకులపై అక్రమ కేసులు ఒత్తిడి తీసుకు రావ డంతో దారుణం అన్నారు.ప్రతిపక్ష నాయకులను ఇలాంటి ఇబ్బందులకు గురి చేయడం సరి కాద న్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ పూజల హరికృష్ణ,ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు విజయ్,జిల్లా నాయకులు గాంధారి నరేందర్‌రెడ్డి, టీపీసీసీ ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రేపాక తిరుపతి, మండల నాయకులు కొంగరి నర్సింలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి

నవ తెలంగాణ మిరు దొడ్డి

విద్యతో పాటు సాంస్కృతి కార్యక్రమాల్లో విద్యార్థులు ముందంజలో ఉండాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్, ఎంపిపి గజ్జల సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, డిసిసిబి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్యలు అన్నారు. రుద్రారం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతి క కార్యక్రమాలు ఆద్యంతం అందరినీ ఆకట్టుకున్నాయి. అక్బర్ పేట భూంపల్లి మండలం రుద్రారం గ్రామంలో నీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక, నాణ్యమైన విద్య అందించడం



జరుగుతుందని, విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శాంతవ్వ, ఎంపీటీసీ మంజులత, మండల విద్యాధికారి ప్రభుదాస్ ,ఉప సర్పంచ్ పర్శరాములు, పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్ గౌడ్, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు వాసురి కనకయ్య, వైస్ చైర్మన్ నర్సింలు, మాజీ %ంఎ౩% కమిటీ అధ్యక్షులు దీపంపల్లి కనకయ్య,%జ్ఞ్ఆ% జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి,%జ్ఞ్ఆ% రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి, గ్రామ నాయకులు భిక్షపతి, గోపాలస్వామి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, అంజిరెడ్డి, జగదీశ్వర్,విష్ణు వర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ర్యాకం మల్లేశం,ఉపాద్యాయులు వెంకట రాజం, రామచంద్రం, బాలకృష్ణ, భవాని, అనిత, గౌతమి, హరీశ్వరి, నాగమణి, అరుణ,విద్యార్థుల తల్లదండ్రులు, వివిధ పాఠశాలల ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మద్ నగర్ సొసైటీ దళారుల కన్నా అధ్వానం

నవతెలంగాణ కౌడిపల్లి

మహమ్మద్ నగర్ సొసైటీ దళారుల కన్నా అద్వానమని రైతులు ఆవేదన వ్యక్తం చెందారు . బుధవారం కౌడిపల్లి లో జరిగిన సొసైటీ మహాజనసభలో రైతులు మాట్లాడుతూ గడిచిన గత కొన్ని సంవత్సరాల నుంచి సొసైటీ ఆదాయం లెక్కలు తమకు చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చెందారు గతంలో దళారులు ఇష్టా రీతిగా దోచుకున్న ప్రస్తుతం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన వాటిలో చాలా అక్రమాలు జరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చెందారు సొసైటీ ద్వారా వచ్చిన కమిషన్ ఏం అభివృద్ధి పనులకు ఖర్చు చేశారని వారు ప్రశ్నించారు అనంతరం సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రెండేళ్లలో సొసైటీ కి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రూ. 75 లక్షలు కమిషన్ సమకూరినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఆడిట్ ద్వారా రూ.99 లక్షల లాభాల బాటలో సొసైటీ ఉందన్నారు. కోటి రెండు లక్షలు 96 మంది రైతులు తీసుకోగా 76 మంది రైతులు కట్టలేదు, క్రాప్ లోన్లు 1248 మంది రైతులకు రూ. 10 కోట్ల నలభై ఎనిమిది లక్షలు తీసుకోగా 88 మంది రైతులు చెల్లించలేదన్నారు.ప్రతి ఒక్కరూ తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే మరింత రుణాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. అన్ని సంఘాల కంటే ప్రాథమిక సహకార సంఘం దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే 48 మందికి రుణమాఫీ జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం మార్చిలో రైతులు, డైరెక్టర్లతో సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డిప్యూటీ జనరల్ మేనేజర్ సతీష్ రెడ్డి, ప్రాథమిక సహకార బ్యాంకు మేనేజర్ ప్రద్యుమ్నారెడ్డి, సహకార సంఘం చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి, సీఈవో దుర్గ గౌడ్, సర్పంచ్ ఎల్లం, డైరెక్టర్లు మల్లేష్ యాదవ్, రమేష్ గుప్తా, రాములు, వెంకట్ రెడ్డి, రైతులున్నారు.

గవర్నమెంట్ కొంటే దళారుల కంటే హీనంగా ఉంది

కొనుగోలు కేంద్రాలని రైతుల వద్ద వడ్లు కొంటున్నారు. కానీ రైతుల వద్ద గవర్నమెంట్ కొనే పద్ధతి దళారుల కంటే హీనంగా ఉందని రైతులు అధికారులతో గొడవకు దిగారు. సహకార సంఘం లాభాలు ఉన్నాయని చెబుతూ సంవత్సరానికి 25 లక్షలు దేనికి ఖర్చు చేస్తుందని రైతులు ఆరోపించారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులు రాత్రింబగళ్లు పడిగాపులు కాస్తూ , ప్రాణాలు పోగొట్టుకుంటూ హమాలీ , సుతిలి, ట్రాన్స్పోర్ట్ చార్జీ కట్టుకుంటూ క్వింటాలకు నాలుగు కేజీలు వడ్లు తరుగు తీసేస్తూ క్వింటాలు మీద 150 రూపాయలు ఖర్చులు అవుతున్నాయని రైతులు గొడవకు దిగారు. సొసైటీ లాభాలని చెప్పుకుంటూ ఉన్న 16 సెంటర్లకు ఒక్కో సెంటర్ మీద రెండు లక్షల ఖర్చు జరిగినట్లు చూపించటం ఏమిటని రైతులు ప్రశ్నించారు. ఇంత చేస్తున్నా సొసైటీ కి లాభం లేదు రైతులకు లాభం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ఖర్చులు ఇచ్చిన రైతుకు చివరకు రైస్ మిల్లు వాళ్లు కూడా దించుకోక వ్యవసాయమే చేయకుండా రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని మా సమస్య ఎవరికి చెప్పుకోవాలని నిలదీశారు. మీకు రాని కమిషన్ చెప్తారు కానీ మా ఖర్చులు పట్టించుకోరా, గవర్నమెంట్ తీసుకుంటే రైతులకు నష్టమే తప్ప లాభాలు వచ్చింది లేదని, తరుగు, ఖర్చులు ఎందుకు తీసుకుంటున్నారని రైతులు ధర్నాలు చేసి ప్రశ్నిస్తే రైతులపై కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారని మా బాధలు దళారుల పాలేనా అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారైనా ఖర్చులు లేకుండా ఇబ్బంది లేకుండా కొనుగోలు నడిపించాలని వేడుకున్నారు.





మున్సిపల్ పాలకవర్గ సమావేశం

నవతెలంగాణ-చేర్యాల

మున్సిపల్ పాలక వర్గ సమావేశం చేర్యాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి అడిషనల్ కలెక్టర్ ముజామిల్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ను కేటాయించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆదాయ వ్యయల అంచనాల బడ్జెట్, 2022-23 ఆర్థిక సంవత్సరానికి సవరించిన ఆదాయ,వ్యయ అంచనాల బడ్జెట్ ను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. చైర్ పర్సన్ పాలకవర్గ సభ్యులతో చర్చించి 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.21 కోట్ల 97 లక్షల ఆదాయం,వ్యయం రూ. 21 కోట్ల 96 లక్షలు గా ప్రతిపాదించినట్లు తెలిపారు.రూ. లక్ష మిగులుగా చూపారు. సాధారణ నిధి ఆదాయం రూ. 5 కోట్ల 26 లక్షలు, టీ యూఎఫ్ ఐ డీ సీ ద్వారా రూ. 14 కోట్లు 9 లక్షల ఋణం, వివిధ గ్రాంట్ల ద్వారా రూ. 2 కోట్ల 62 లక్షలు బడ్జెట్లో ప్రతిపాదించారు. చార్జ్‌డ్ వ్యయం కింద రూ. 4 కోట్ల 38 లక్షలు,గ్రీన్ బడ్జెట్ 10 శాతం రూ. 52 లక్షల 60 వేలు గా ప్రతిపాదించారు. బ్యాలెన్స్ బడ్జెట్ 1/3 వంతు రూ. 29 లక్షల 38 వేలు,ప్రజా సౌకర్యాలు, వసతుల కల్పన కోసం రూ. 5 లక్షల 77 వేలు, వార్డుల వారిగా వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి పెట్టుబడి వ్యయం కింద రూ. 52 లక్షలు గా ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు.సమావేశానికి ముందు ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ నిర్మాణంలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయ భవనాన్ని అడిషనల్ కలెక్టర్ ముజమిల్ ఖాన్ సందర్శించి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, యాట కనకవ్వ, జుబేదా ఖాతూన్, ఉడుముల ఇన్నమ్మ, తుమ్మలపల్లి లీల, ముస్త్యాల తార, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



ప్రశ్నిస్తే కేసులు పెడతారా



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టిన బిజెపి ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాన్ని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన రీతిలో గుణపాఠం చెప్తారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ పూజల హరికృష్ణ, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు విజయ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దశరథ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు రాములు, భద్రయ్య, స్వామి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎంపీల సహకారంతో గ్రామాభివృద్ధి

సర్పంచ్ సిద్ది భారతి భూపతి గౌడ్



నవ తెలంగాణ-మిరుదొడ్డి

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కృషితో గ్రామ అభివృద్ధి జరుగుతుందని సర్పంచ్ సిద్ది భారతి భూపతి గౌడ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మల్లెపల్లి గ్రామ అభివృద్ధికి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కృషితో గ్రామ అభివృద్ధి జరుగుతుందన్నారు గ్రామంలోని ప్రజలు సహకారంతో గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. గ్రామంలో సిసి రోడ్లు మురికి కాలువలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందించడం గర్వకారణం అన్నారు. మల్లెపల్లి గ్రామ ప్రజల నుంచి మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తితో మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్:

పేదరికం కారణంగా ఆర్దిక ఇబ్బందులను తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది మహిళ ఆత్మహత్య చేసుకొని చనిపోయిన సంఘటన సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది. వన్ టౌన్ ఎస్సై మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట పట్టణం నాసరపుర వీధికి చెందిన రచ్చ శోభ(50) తన కుమారుడు రాజుతో కలిసి స్థానికంగా నివాసం ఉంటుంది. కాగా శోభ భర్త బాల నారాయణ ఆమెను 30 సంవత్సరాల క్రితమే వదిలిపెట్టడంతో కుటుంబ పెద్ద ఎవరూ లేకపోవడంతో చిన్నాచితక పనులు చేస్తూ కుటుంబాన్ని వెల్లదీసేది. ఈ మధ్యకాలంలో కొడుకు రాజు హెూటల్ వర్కర్‌గా పని చేస్తూ చేదోడు వాదోడుగా నిలుస్తున్నప్పటికీ, ఇంట్లో ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండడం, రాజుకు 30 సంవత్సరాలు గడుస్తున్నా పిల్లను ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాకపోవడానికి కారణం తమ పేదరికమే అని భావించిన శోభ, కొద్ది రోజులుగా తీవ్ర మనస్థాపానికి గురైంది. ఈ క్రమంలో బుధవారం ఉదయం పట్టణంలోని ఎర్ర చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వన్ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. పేదరికం కారణంగానే తన తల్లి చనిపోయినట్లు రాజు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లేశం తెలిపారు.

విద్యార్థులకు రూ.50వేల ఆట సామాగ్రి

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు రాచర్ల నరేష్ తనదైన శైలిలో క్రీడాకారులు ప్రోత్సహించడం జరుగుతుంది. అందులో భాగంగానే బుధవారం మండల పరిదిలోని మునిగడప గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తన సొంత ఖర్చులతో రూ.50 వేలతో క్రీడా సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు తన వంతు సహాయంగా అందజేస్తున్నానన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని తెలిపారు. క్రీడలతోనే మానాసికొల్లసం కలుగుతుందన్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రహీం, పిఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంత పెద్ద ఎత్తున సహాయం చేయడం సంతోషంగా ఉంది అన్నారు. చిన్న వయస్సులో ఇంత ఉదార గుణాన్ని కలిగి ఉండడం దేవుడు ఇచ్చిన వరమన్నారు. పాఠశాల తరుపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువతో సన్మానించారు. తాను చదువుకున్న పాఠశాలలో విద్యార్థులు ఆడుకునేందుకు పలు రకాల క్రీడా సామాగ్రి అందించడం అభినందనీయం. మంచి మనసున్న నాయకుడు మున్ముందు రాజకీయ రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజల మన్ననలు పొందాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మధు, నరేశ్, యదవరెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు బాలికలకు అండగా నిలుస్తున్నాం

భరోసా, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్‌ల ద్వారా సత్వర సేవలు
సీపీ ఎన్.శ్వేత

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



మహిళలు బాలికలకు భరోసా, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్‌ల ద్వారా సేవలు అందిస్తూ వారికి అండగా నిలుస్తున్నట్లు సిద్దిపేట సీపీ.ఎన్.శ్వేత తెలిపారు. బుధవారం భరోసా సెంటర్‌లో సిబ్బందితో మహిళలు, బాలల రక్షణ కోసం సత్వర సేవలు అందించడానికి తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించి, భరోసా సెంటర్ ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు సెంటర్ ద్వారా ఇన్వెస్టిగేషన్ చేసిన కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ భరోసా కేంద్రం బాధితుల్లో భరోసాను కలిగిస్తుందని, లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహయ సహకారాలను అందిస్తుంది తెలిపారు. పోక్సో, అత్యాచార కేసుల్లో బాధితులకు త్వరగా కాంపెన్సేషన్ ఇప్పించడానికి వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఎవరైనా మహిళలు గృహహింస, కట్నం తదితర అంశాలలో వేధింపులకు గురి అయితే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏబి దుర్గ, భరోసా సెంటర్ సిబ్బంది వినోద, సౌమ్య, హరిత, రేణుక, భవాని, నవనీత, అనుష, స్నేహిత మహిళా సపోర్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత రాజ్, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-దుబ్బాక



ఆన్ లైన్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ అన్నారు. బుధవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులోనున్న మోడల్ స్కూల్ విద్యార్థులకు మొబైల్ ఫోన్ వాడకం, ఫోక్సో యాక్ట్ చట్టం పట్ల సిఐ మున్నూరు కృష్ణ అవగాహన కల్పించారు. పాఠశాల సైబర్ రాయబారిగా సృజన వేదశ్రీ గీతిక సాయి చరన్‌లను ఎంపిక చేశామన్నారు.అనంతరం వారికి బ్యాడ్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రిన్సిపల్ సుప్రియ, ఉపాధ్యాయ బృందం రాజేందర్, శంకర్, చాంద్ పలువురు ఉన్నారు.

శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

నవతెలంగాణ హవేలీ ఘనపూర్

మెదక్ ప్రాంత ప్రజలందరికీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు బుధవారం తెలిపారు. లోకకళ్యాణం కోసం భగవంతుడు శ్రీరాముని రూపంలో మానవ జన్మ పొందారని, యావత్తు మానవాళికి శ్రీరాముని జీవితం ఆదర్శప్రాయమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.శ్రీరాముడు తల్లిదండ్రుల పట్ల,తమ్ముళ్ల పట్ల,భార్యపట్ల చూపించిన గౌరవము అభిమానము ప్రస్తుత కుటుంబ వ్యవస్థకు ఆదర్శనీయమని ఎమ్మెల్సీ కొనియాడారు. తన రాజ్యంలోని ప్రజల పట్ల శ్రీరాముడు చూపిన ప్రేమాభిమానాలు రాజు అంటే రాముడిలా ఉండాలనే%శీ%తగా పరిడవల్లిందని శ్రీరాముడి ఆశీస్సులు యావత్తు మానవాళికి ఎల్లవేళలా తోడుండాలని ఎమ్మెల్సీ గారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఈ పండుగ అందరికీ శుభాలను చేకూర్చాలని ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో,సంతోషంగా గడపాలని రైతులకు సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండి ఆనందంగా ఉండాలని వారికి ఆర్థికంగా కలిసి రావాలని ఎమ్మెల్సీ ఆకాంక్షిస్తూ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.




జనార్దన్ రెడ్డిని విధుల నుంచి సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ-మెదక్ టౌన్

టిఎస్పిఎస్సి పేపర్ లీకేజీ నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తాలో బుధవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మెదక్ భాజపా మద్దతు తెలిపింది అనంతరం మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులంతా నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న సందర్భంలో టీఎస్పీఎస్సీ ప్రకటించిన నోటిఫికేషన్ తర్వాత వాటికి సంబంధించిన ఎగ్జామ్స్ రాయడానికి నిరుద్యోగులంతా సిద్ధమవుతున్న సందర్భంలో నిరుద్యోగుల ఆశలను నీరుగార్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి కొన్ని అధికార దాహాల కోసం, అలాగే రాజకీయ పార్టీ నాయకుల అండదండలతో డబ్బు కొరకు ఈ పోస్టులకు సంబంధించి కాంపిటీటివ్ ఎగ్జామ్ పేపర్ ని లీక్ చేసినట్టు స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పకడ్బందీగా ఈ పరీక్షలను నిర్వహిస్తామని చెప్పి ఈ రకంగా పేపర్‌కు సంబంధించిన వెబ్సైట్ సేఫ్టీ గా ఉంచకుండా తన పర్సనల్ అధికారైనటువంటి ప్రవీణ్ ద్వారా ఈ యొక్క పేపర్‌ని లీక్ చేసిన వారిని శిక్షించాలన్నారు. సాధారణంగా జరిగే పబ్లిక్ పరీక్షలని పగడ్బందీగా నిర్వహిస్తున్న ప్రభుత్వం కాంపిటేటివ్ ఎగ్జామ్‌కు సంబంధించి ఎగ్జామ్ పేపర్‌ని లీక్ చేయడం అనేది తీవ్రమైన అనుమానాలకు దారితీస్తుందని ఆయన అన్నారు. ఈ రకంగా పేపర్ లీక్ చేయడం తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులందరినీ మోసం చేస్తున్నట్టే కాబట్టి టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డిని విధుల నుంచి సస్పెండ్ చేయాలని అతని యొక్క అనుచరులను కూడా విధుల నుంచి తొలగించాలని, నిందితులపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు నాయని ప్రసాద్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శశికాంత్ నాయకులు ఉదయ్ కిరణ్ విగ్నేష్ ప్రశాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.





పదిలో వందశాతం ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-నంగునూరు

పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణతో చదివి ఉజ్వల భవిష్యత్ కార్యాచరణకు పునాది వేసుకోవాలని తెలిపారు. రాజగోపాల్ పేట ఎస్ఐ ఎల్. రాజు గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛా వాతావరణంలో నిర్భయంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి తగిరెడ్డి దేశీ రెడ్డి,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రవీంద్రా రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనీష్ కుమార్, ఉపాధ్యాయులు రామకృష్ణ, చంద్రం రాజగోపాల్ పేట పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రంగారెడ్డి పాల్గొన్నారు.

ఏప్రిల్ 11న రెడ్డి జాగృతి బహిరంగ సభ



నవ తెలంగాణ- గజ్వేల్

సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రూ.5 వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని రాష్ట్ర జేఏసీ చైర్మన్ అప్పమ్మ గారి రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్‌లో నిర్వహించిన రెడ్డి జేఏసీ ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టంగారి మాధవరెడ్డి, గజ్వేల్ రెడ్డి జాగృతి చైర్మన్ వేలూరి కృష్ణారెడ్డి లతో కలిసి ఏప్రిల్ 11న సిద్దిపేటలో జరగనున్న రెడ్డి జాగృతి బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద రెడ్డిల సంక్షేమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందనిన్నారు. పదివేల మందితో సిద్దిపేటలో ఏర్పాటు చేస్తున్న రెడ్డి జాగృతి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డి జాగృతి సహ వ్యవస్థాపకులు కొట్ట మధుసుధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దేవుడి నర్సింహారెడ్డి, మహిళా విభాగం ఆధ్యక్షురాలు బత్తుల మమత రెడ్డి, రాధికా రెడ్డి, పుష్పలతా రెడ్డి, నితీశ్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, రమణ రెడ్డి, చిటుకుల నర్సింహారెడ్డి, యెల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును వినియోగించుకోవాలి



నవ తెలంగాణ కొమురవెల్లి

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి సిద్ధప్ప, లెనిన్ నగర్ సర్పంచ్ సనాది సబిత అన్నారు. బుధవారం లెనిన్ నగర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం,ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు దాసరిస్వర్ణ, దాసరి కవిత, వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది రవీందర్, రాకేం రాజు తదితరులు పాల్గొన్నారు

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డుకు చెందిన పలువురు బీజేపీ నాయకులు బుధవారం సిద్దిపేటలో మంత్రి హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు తీరు నచ్చకే 70 మంది యువకులు బీజేపీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ధర్మాజీపేట కౌన్సిలర్‌లు బత్తుల స్వామి, బాలకృష్ణ గౌడ్, కనకయ్య తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో బీజేపీ ధర్మాజీపేట శక్తి కేంద్రం ఇంచార్జ్ పోసరిగల్ల రాజు, రెండు బూతుల అధ్యక్షులు పుల్లూరి ప్రవీణ్, జంగపెల్లి రాజిరెడ్డి,గడ్డం జ్యోతి రాజ్ సహా పలువురున్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో మామిడి, మొక్కజొన్న,మిర్చి ,సపోటా నేలరాలిన పంటలను పందిళ్ల సర్పంచ్ తోడేటి రమేష్, సాయ అధికారులు రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రతి గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. రైతులు నష్టపోయిన పంటల వివరాలను అధికారులకు తెలియజేయాలని కోరారు.

రాములోని కల్యాణానికి ముస్తాబైన ఆలయాలు



నవతెలంగాణ-మర్కుక్

శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండలంలోని వర్ధరాజ్ పూర్, అంగడి కిష్టాపూర్, పాములపర్తి, దామరకుంట కాశిరెడ్డిపల్లి తదితర గ్రామాలలో సీతారాముల కల్యాణానికి ఆలయాలు ముస్తాబైనాయి. ఆలయాలకు రంగు రంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి అలంకరించారు. వర్ధరాజ్‌పూర్ గ్రామంలో గల వీరాంజనేయ ఆలయం బుధవారం మంగళ స్నానాలు చేశారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం



నవతెలంగాణ-తొగుట

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని కాన్గల్ గ్రామానికి చెందిన కుర్మ బాలయ్య కు రూ.25 వేల చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రేమల చంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ దోమల కొమురయ్య,వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జిడిపల్లి రాంరెడ్డి,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి,సర్పంచ్ బొడ్డు నర్సింలు,ఆత్మ కమిటీ డైరెక్టర్ నర్సెట్టి మల్లేశం, వార్డు సభ్యులు బ్రమ్మనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభునిపల్లిలో నర్సరీ పరిశీలిన



నవతెలంగాణ దుబ్బాక రూరల్: పద్మనాభునిపల్లి గ్రామంలోని నర్సరీని బుధవారం ఎంపీడీవో భాస్కర శర్మతో కలిసి ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. నర్సరీలో మొక్కల పెంపకం తీరు చాలా బాగుందన్నారు. నర్సరీ ఇంచార్జ్ కండ్లకొయ్య శేఖర్ ని ప్రజాప్రతినిధులు, ఎంపీడీఓ అభినందించారు. తీరొక్క మొక్కలు ఈ నర్సరీ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. కండ్లకొయ్య పర్శారాములు,జడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ రామవరం మాధవి, పంచాయతీ కార్యదర్శి స్వామి,వార్డ్ మెంబర్ విజయభాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ కనకయ్య తదితరులు ఉన్నారు.

పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు

నవ తెలంగాణ - సిద్దిపేట

సద్దితిన్న రేవు తలవాలని, మీరు కబ్జాలో ఉన్న భూమిపై సర్వహక్కులు కల్పించిన సీఎం కేసీఆర్, పని చేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు కోరారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట అర్బన్ పరిధిలో 121 మంది లబ్దిదారులకు, కొండపాక మండలంలోని విశ్వనాథపల్లి, వెలికట్ట, అంకిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 40 మంది లబ్దిదారులకు 58, 59 జీఓ కింద ధృవీకరణ పట్టా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుపచ్చ, ఆరోగ్య సిద్దిపేట కావాలన్నదే నా కల అన్నారు. ప్రతీ ఇంటి ముందు చెట్లు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఇవాళ్టి నుంచి మీ భూమికి సర్వ హక్కులు చేకూరాయని, మీరు హక్కుదారులుగా మారారని, భూమి మీ పేరిట పట్టా చేసి మంజూరు పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జన చైతన్య యాత్ర ముగింపు సభకు తరలిన సిపిఎం నాయకులు

నవతెలంగాణ-కొమురవెల్లి: హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే జన చైతన్య యాత్ర ముగింపు సభకు మండలంలోని సీపీఐ(ఎం) పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. బుధవారం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, సర్పంచుల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. రామ్ సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, ఐనాపూర్ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, సనాది భాస్కర్, నాయకులు నిల బిక్షపతి, పాకనాటి మల్లయ్య, ఆరుట్ల రవి, సుధాకర్, శివకుమార్, నర్సింలు, దుర్గయ్య ఉన్నారు.

నవతెలంగాణ-చేర్యాల: బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మత సామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ(ఎం) చేస్తున్న జన చైతన్య బస్సు యాత్ర ముగింపు సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు జిల్లాలోని పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. బస్సు యాత్ర ముగింపు సభకు మండల కేంద్రం నుంచి వెళ్లే ముందు మల్లారెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు బృందాలుగా ఈ నెల 17 నుంచి జన చైతన్య యాత్ర కొనసాగిందని తెలిపారు. దేశవ్యాప్తంగా బీజేపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను, దేశ వినాశకర ప్రమాదకర మతోన్మాద విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ సాగిన ఈ జన చైతన్య యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. పోరాటాల పురిటిగడ్డ తెలంగాణలో మతోన్మాద రాజకీయాలకు చోటు లేదని, వివిధ పోరాట, లౌకిక పార్టీలు, ప్రజా సంఘాలు సంఘీభావం తెలిపాయన్నారు. ఎన్నికలకు ముందు బీజేపీ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నల్ల ధనాన్ని బయటకు తీసి ప్రతి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని హామీ ఇచ్చి దాని ఊసే లేదని విమర్శించారు. బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలు, మతోన్మాదం, కార్పొరేట్ శక్తులకు లోబడి దుర్మార్గంగా పాలిస్తుందన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తమ పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు, ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండకింది అరుణ్ కుమార్, పట్టణ మాజీ కార్యదర్శి పోలోజు శ్రీహరి, పట్టణ శాఖ కార్యదర్శులు ఇప్పకాయల శోభ, రాళ్లబండి భాస్కర్, రాళ్లబండి చందు, నాయకులు బోయిని మల్లేశం, సూదగాని కనకయ్య తదితరులు పాల్గొన్నారు.











పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

నవ తెలంగాణ కొండపాక

పదో తరగతిలో విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించాలని దుద్దెడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బాకీ ప్రభాకర్ అన్నారు. కీర్తిశేషులు రామచంద్రం జ్ఞాపకార్థం నర సుభాష్ సహకారంతో పదో తరగతి విద్యార్థులకు బుధవారం ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నుల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ మంది 10 జీపీఏ సాధించి పాఠశాలను అగ్రగామిగా నిలవాలని కోరారు. అదేవిధంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి ఫలితాల్లో పాఠశాల స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు దుద్దెడ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున నగదు పురస్కారం అందజేస్తామని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు లక్ష్మీ మేడం గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దుద్దెడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బాకి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పబ్బోజు ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు మహమ్మద్ మోహినొద్దిన్, కోశాధికారి కోణం చంద్రం, సీనియర్ నాయకులు చింతకింది రఘునందన్, పిల్లి యాదయ్య, భారతి, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో మెరిట్ సాధించి మంచి పేరు తీసుకురావాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, ఇతర సామగ్రిని ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మంచి ఫలితాల కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరిమోద్దీన్, సర్పంచ్ చాడ నవీన శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందం , మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, టీచర్లు, జవీధున్నిసా బేగం, దయానంద్, హఫీజ్, శ్రీనివాస్, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, విజయలక్ష్మి, బాలుచరన్, శ్రీనివాస్, పద్మ, నరేష్ కుమార్, కవిత, మహేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్: కేఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ కల్వకుంట్ల వంశీధరావు ఆదేశాల మేరకు బుధవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తొర్నల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, కంపాస్ బాక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కెఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు గడ్డం రాజు, శనిగరం గోపాల్, కొర్తివాడదుర్గాప్రసాద్, మహేష్ చెన్నస్వామి గౌడ్, సంధి రెడ్డి రమణారెడ్డి కొర్తివాడ శ్రీకాంత్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట : కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు చేతుల మీదగా సిద్దిపేటలోని మోడల్ స్కూల్, హై స్కూల్‌లో బుధవారం పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, జామెంట్రీ బాక్స్, పెన్స్ పంపిణీ చేశారు. పారుపల్లి హైస్కూల్ లో 50, ఇబ్రహీం నగర్ మోడల్ స్కూల్ 97, ఇబ్రహీం నగర్ హై స్కూల్ ల్ 22, ఎన్సాన్ పల్లి రెసిడెన్షియల్ స్కూల్ 77 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొండ రాజ్ కుమార్ , ఎజాస్ పటేల్ , సురేందర్ గౌడ్ , బి శ్రీనివాస్ గౌడ్ , రమేష్ , ఫౌండేషన్ సభ్యులు వెంకట్ , గిరి , మహేందర్ , వెంకటేష్ గౌడ్ , వెంకట్ మాదురి, చిరు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -గజ్వేల్ : గజ్వేల్ మండలం సింగాటం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్స్ ఎస్వి లాడ్జి అధినేత శేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి ఒక మైలు రాయి అని భయం లేకుండా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుని తల్లి తండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో సాదుల్ల,పాఠశాల అధ్యాపక బృందం,విద్యార్థులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక: సిద్దిపేటకు చెందిన చకిలం లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం ఆయన తనయుడు చకిలం ప్రసాద్ దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో గల జడ్పిహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. పాఠశాల జూనియర్ అసిస్టెంట్ చీకోటి చంద్రశేఖర్ ప్రోత్సాహంతో 41 మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేసినట్లు హెచ్ఎం ఆస నాగభూషణం తెలిపారు. ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, విష్ణువర్ధన్, సాదత్ అలీ, కేవీకే చారి శ్రీదేవి, నరేందర్, కృష్ణమూర్తి, శ్రీకాంత్, బాలకృష్ణ, రాజేందర్, రేణుక, సిఆర్ పి నవీన్ ఉన్నారు.







సిరిధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

ఎంపీపీ శ్రీదేవి, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం పొందొచ్చని ఎంపీపీ శ్రీదేవి, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్ అన్నారు. బుధవారం సిద్ధిపేట రూరల్ మండల పరిధిలోని చిన్న గుండవెల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గర్భవతులకు, బాలింతలకు ,కిషోర్ బాలికలు, పోషణ లోపం ఉండకూడదని మహిళలకు అవగాహన కల్పించారు. అందరూ చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రానికి వచ్చి ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఆకుకూరలు, పండ్లు, పాలు బెల్లం నువ్వులు రాగులు సజ్జలు కొర్రలు సాములు అరికలు జొన్నలు తినాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యాదయ్య ,సర్పంచ్ రఘోతం రెడ్డి, సిడిపిఓ రమాదేవి, సూపర్వైజర్ శోభ, అంగన్వాడీ టీచర్స్, వివో లీడర్ వివిధ గ్రామ సర్పంచులు, మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: మండలంలోని వెంకట్రావుపేటలో సర్పంచ్ పాత్కుల లీలదేవి వెంకటేశం ఆధ్వర్యంలో బుధవారం పోషక పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో చంద్రకళ మాట్లాడుతూ పోషకాహారంతోనే గర్భవతులకు, బాలింతలకు, చిన్నపిల్లలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండ కాడి గణేష్,ఎంపీటీసీ కంకణాల నర్సింలు,పంచాయతీ కార్యదర్శి నర్సింగారవు, పోషన్ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ శ్యాంసన్, సూపర్ వేజర్ అంతుల్,హెల్త్ సూపర్వేజర్ శ్యామల,ఏఎన్ ఎం లక్ష్మిఅంగన్వాడీ టీచర్లు జ్యోతి,వీణా,స్వప్న, అనిత,మాధవి,శ్యామల, భాగ్యలక్ష్మి, వినోద, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - దౌల్తాబాద్: మండల పరిధిలోని బందారం, లింగరాజు పల్లి గువ్వలేగి, గాజులపల్లి ,దొమ్మాట, సూరంపల్లి, దౌల్తాబాద్ గ్రామాలలో పోషణ పక్షోత్సవం నిర్వహించారు . కార్యక్రమంలో గిరిజ, కవిత ప్రతిభ అనురాధ, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ రాయపోల్: చిరుధాన్యాలు ఉపయోగించడం వలన కలిగే లాభాలపై మహిళా సంఘాల సభ్యులకు, గర్భిణులకు, బాలింతలకు, విద్యార్థులకు అవగాహన కల్పించామని ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా అన్నారు. బుధవారం రాయపోల్ మండలం వీరారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో చిరుధాన్యాల ఉపయోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీరారెడ్డిపల్లి అంగన్వాడి టీచర్ గాయత్రి,ఆయా మల్లమ్మ గర్భిణీ, బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.









టీఎస్పీఎస్సీ చైర్మన్‌ను బర్తరఫ్ చేయాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 ప్రిలిమ్స్, ఇతర పోటీ పరీక్షలకు సంబంధించిన పేపర్ లీకేజీ నిందితులను వెంటనే శిక్షించాలని, టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని కోరుతూ బుధవారం అక్కన్నపేట ఎమ్మార్వో సంజీవ్ కుమార్‌కు బీఎస్పీ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీఎస్పి మండల అధ్యక్షులు పొడిశెట్టి అరవింద్ మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ ప్రస్తుత కమిటీని రద్దుచేసి, ఈ కేసును సిబిఐకి అప్పజెప్పాలని కోరారు. అంతేకాకుండా గ్రూప్స్ క్వాలిఫై అయిన నిరుద్యోగులకు లక్ష రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని అన్నారు. ఈతప్పుకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి కేసీఆర్ వహించాలని తెలియజేశారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తొందూరు సాయి తేజ, అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శి గుండేటి ప్రభంజన్ పాల్గొన్నారు.

సీఎం, మంత్రి, ఎంపీ చిత్ర పటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి, పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరి కృష్ణ రెడ్డి అన్నారు. బుధ వారం మండలంలోని గుడికందుల గ్రామంలో నిర్మిస్తున్న రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్‌కు రూ.10 లక్షల ప్రొసీడింగ్ రెడ్డి సంఘం సభ్యులకు పిఏసీఎస్ చైర్మన్ అందజేశారు. అనంతరం సీఎం కేసీఆర్,ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చిత్రపటాలకు రెడ్డి సంఘం ఆధ్వర్యం లో పాలాభిషేకం చేశారు. గోవ ర్ధనగిరి, వరదరాజు పల్లి గ్రామాలకు బీటీ రోడ్డు సాంక్షన్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే దుబ్బాక ఉపఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం గుడికందుల గ్రామం నుండి బుస్సాపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు షరా వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. గుడికందుల గ్రామస్తుల చిరకాల కోరిక బుస్సాపూర్ రోడ్ ను అభివృద్ధి చేయడమే గొప్ప విషయం అని హర్షం వ్యక్తం చేశారు. బుస్సాపూర్ గ్రామం మీదుగా నిర్మిస్తున్న రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ గంగని గళ్ళ మల్లయ్య గ్రామస్తులతో కలిసి పరిశీ లించారు. సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడి రోడ్డు కు అవసరమైన కల్వర్టులను, రోడ్డు ను నాణ్యతగా నిర్మించాలని సూచించారు.

తెలుగుదేశం బలోపేతానికి కృషి చేయాలి



నవతెలంగాణ-చేర్యాల

తెలుగుదేశం పార్టీ బలోపేతం కావడానికి మరింత కృషి చేయాలని తెలుగుదేశం రాష్ట్ర నాయకులు ఒగ్గు రాజు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం 41 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ బీసీలలో అధికారానికి దూరంగా ఉన్న నాయి బ్రాహ్మణులు, రజకులను మొట్టమొదటి గుర్తింపు ఉంటుందని, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వెనుకబడిన తరగతుల వారికి రాజకీయ భవిష్యత్తును అందించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో ప్రజల ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురారం బాల నర్సయ్య, మోహన్, సత్యనారాయణ, ఎక్బాల్,పాము శివలింగం, శ్రీరాములు పాల్గొన్నారు.

ఆరు నెలల్లో నిర్మిస్తారా.. ఎన్నికల స్టంట్‌గా మారుస్తారా !



గజ్వేల్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బందారు రామ్మోహన్ రావు

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణాల్లో బస్టాండ్ల నిర్మాణం స్టంట్ కోసం శంకుస్థాపన చేశారా? లేదా ఆరు నెలల్లో పూర్తి చేస్తారా? అని గజ్వేల్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బందారు రామ్మోహనరావు అన్నారు. బుధవారం ప్రజ్ఞాపూర్‌లో ఆయన తన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బస్టాండ్ల నిర్మాణానికి శంకుస్థాపనపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ మరోపక్క ప్రభుత్వాన్ని తనదైన శైలిలో విమర్శించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల స్టంట్ కోసం బస్టాండ్లకు శంకుస్థాపన చేసి వదిలివేస్తే దాని ఫలితం మరో రకంగా ఉంటుందన్నారు. ఎన్నికల లోపు పూర్తి చేస్తే ప్రభుత్వానికి ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పేరు వస్తుందని తెలిపారు. మంత్రి హరీష్ రావు ప్రత్యేక దృష్టి పెట్టి బస్టాండ్ పూర్తి చేసేందుకు కృషి చేయాలని కోరారు. గజ్వేల్ రైల్వే స్టేషన్ పనులు పూర్తయి ఏడాది నర దాటుతున్న ప్యాసింజర్ రైలు ప్రారంభించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైల్వే స్టేషన్ శిథిలావస్థకు చేరుతుందన్నారు. మనోహరాబాద్ నుండి గజ్వేల్ వరకు 33 కిలోమీటర్ల రైల్వేలైన్ పూర్తయిందని రైలు ఎందుకు ప్రారంభించలేదని ఆయన ప్రశ్నించారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

అకాల వర్షం కారణంగా అక్కన్నపేట మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో తీవ్రమైన పంట నష్టం జరిగిందని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఐలేని మల్లికార్జున్ అన్నారు. బుధవారం ఆయన పలువురు రైతుల పంట పొలాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. వర్షం కారణంగా చేతికి వచ్చిన పంటలు నేలపాలయ్యాయని అన్నారు. వెంటనే వ్యవసాయ అధికారులు స్పందించి పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి, ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మంద జానకిరామ్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, రైతులు సిరాపురం రాజిరెడ్డి, ఈసంపల్లి బాలయ్య, బైరి కనకయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల ప్రధానకార్యదర్శి తండ్రి మృతి



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక మండల ప్రధానకార్యదర్శి నరేష్ తండ్రి మృతి చెందారు. దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మర్కంటి నరేష్ తండ్రి సత్తయ్య అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. దీంతో వారి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావ్ సత్తయ్య పార్థివ దేహానికి పులమాల వేసి నివాళులర్పించారు. నరేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. అంతకుముందు సత్తయ్య మరణానికి గల కారణాలను నరేష్ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట తిమ్మాపూర్ బీజేపీ నాయకులు హస్తం నరహరి, వెన్నెల విజయ్ కుమార్ ఉన్నారు.

స్మశానవాటిక నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ ములుగు

ములుగు మండల పరిధిలోని తునికి బొల్లారం గ్రామంలో స్మశాన వాటిక నిర్మాణానికి ఏఎంసీ చైర్మన్ జాంగిర్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, సర్పంచ్ పావని జగదీశ్వర్ రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి లింగారెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అర్జున్ గౌడ్, వంటిమామిడి సర్పంచ్ హంస మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు